ఈనాటి

# తెలుగోడు

RNI-APTEL/25/A2739

EENAATI TELUGODU.. Telugu Daily        https://www.eenaatitelugodu.com

సంపుటి-1 | సంచిక - 4 | గురువారం 2 అక్టోబర్ 2025 | పేజీలు -12 | వెల - రూ.. 5

Published From - Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Nellore, chittoor, Tirupati


పాఠకులకు, ప్రకటనకర్తలకు, పాత్రికేయులకు, శ్రేయోభిలాషులకు ...

తెలుగోడు విజయదశమి శుభాకాంక్షలు

దసరా పర్వదినం సందర్భంగా గురువారం మా కార్యాలయానికి సెలవు. కావున శుక్రవారం పత్రిక వెలువడదు... శనివారం పునర్దర్శనం..

ఇట్లు... యాజమాన్యం..

# ఉద్యోగాలు కల్పిస్తాం

## 15నెలల్లో 47,71,574 మందికి ఉద్యోగాలిచ్చాం... ప్రజలకు ఆర్థిక భరోసాకల్పిస్తున్నాం..

## సూపర్‌సిక్స్ పథకాలను సూపర్‌హిట్ చేశాం.. దత్తి గ్రామంలో పెన్షన్ల పంపిణీలో సిఎం..



**విజయనగరం, అక్టోబర్ 1 :** ఉద్యోగాలు కల్పించే బాధ్యత తనదని, ఈ 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలిచ్చామని ఎపి సిఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని అన్నారు. బుధవారం విజయనగరం జిల్లా దత్తి గ్రామంలో నిర్వహించిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు పాల్గొన్నారు. లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన అనంతరం ప్రజావేదికలో గ్రామస్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. మానవత్వంతో ఆలోచించి పింఛన్ అందిస్తున్నామన్నారు. ప్రతి నెలా ఒక గ్రామానికి వచ్చి నేరుగా పర్యవేక్షిస్తున్నానన్నారు. అందులో భాగంగా ఈ రోజు దత్తి గ్రామానికి వచ్చానన్నారు. దేశంలో 29 రాష్ట్రాలు ఉన్నాయని, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కేవలం రూ.500 మాత్రమే పింఛను ఇస్తున్నారని తెలిపారు. వందలో 13 మందికి పింఛను ఇస్తున్నామన్నారు. అందులో 59 శాతం మహిళలకే అందిస్తున్నామన్నారు. ఒక్క పింఛన్‌తో మాత్రమే సరిపెట్టలేదు అనీ, సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం అని, అన్ని పథకాలు అమలు చేశామని అన్నారు. ఆడబిడ్డలు కష్టపడకూడదని ?ఆనాడు దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని గుర్తు చేశారు.ఈనాడు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించా మన్నారు. రాష్ట్రంలో ఎక్కడికైనా

మిగతా 2లో

# జైలులో నన్ను ఉగ్రవాదిలా చూశారు

- టిడిపి అక్రమ కేసులతో భయపడే ప్రసక్తేలేదు...

-తప్పుడు కేసులు పెట్టింది మమ్మల్ని వేదించడానికే..

- మాకు అండగా నిలిచిన జగన్‌కు ధన్యవాదాలు.. ఎంపీ మిథున్‌రెడ్డి..



**తిరుపతి, అక్టోబర్ 1:** టీడీపీ ప్రభుత్వంలో అక్రమ కేసులతో తాను భయపడే ప్రసక్తే లేదని వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్ రెడ్డి స్పష్టం చేశారు. కష్ట కాలంలో తనకు అండగా నిలిచిన వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్కు ధన్యవాదాలు తెలిపారు. జైలులో తనను ఉగ్రవాదిలాగా ట్రీట్ చేశారు అంటూ సంచలన విషయాలను వెల్లడించారు.వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్ రెడ్డి తాజాగా తిరుపతిలోమీడియాతో మాట్లాడుతూ.. 'అక్రమ కేసులతో నేను అధైర్యపడను. టీడీపీ ప్రభుత్వం నాపై తప్పుడు కేసులు

మిగతా 2లో






# ఆర్ఎస్ఎస్ ఒక నిర్మాణ శక్తి

## దేశసేవలో ఎప్పుడూ ముందే..శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, అక్టోబర్ 1 :** భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా ఉన్న భారతదేశానికి చొరబాటు దారుల నుంచి ముప్పు పొంచి ఉందని ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. వీరి వల్ల అంతర్గత భద్రతతోపాటు మత సామరస్యం ఆపదలో పడే అవకాశం ఉందన్నారు. బుధవారం న్యూఢిల్లీలో బీఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.100 నాణెంతోపాటు పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ సేవలను ఈ సందర్భంగా ప్రశంసించారు. ఆర్ఎస్ఎస్ అనేది ఒక సంస్థ కాదని.. వ్యక్తిత్వ

మిగతా 2లో




# ఆర్ ఎస్ ఎస్ ఒక సంస్థకాదు ..ఒక నిర్మాణ శక్తి

(మొదటి పేజి (తరువాయి)

వికాసం ద్వారా దేశ నిర్మాణం కోసం పాటు పడే శక్తి అని అభివర్ణించారు. నేను అనే అహాన్ని వీడి.. మనం అనే సామూహిక భావన వైపు నడిపించే ప్రయాణమే ఆర్ఎస్ఎస్ అని వివరించారు. సామూహిక భావన వైపు నడిపించే ప్రయాణమే ఆర్ఎస్ఎస్ అని వివరించారు. ఆర్ఎస్ఎస్‌కు అనేక అనుబంధ సంస్థలు ఉన్నా.. వాటి అంతిమ లక్ష్యం ఒక్కటేనని.. జాతీయతే అగ్రస్థానమని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఈ అనుబంధ సంస్థల మధ్య వైరుధ్యాలు ఉండవని పేర్కొన్నారు. సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ హెడ్గేవార్ దేశ నిర్మాణంతోపాటు స్వాతంత్ర్య పోరాటం కోసం ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు. ఇక స్వాతంత్ర్యం అనంతరం ఆర్ఎస్ఎస్‌పై అనేక దాడులు జరిగాయని.. వాటన్నింటినీ తట్టుకుని నిలబడిందని ప్రధాని మోదీ తెలిపారు. శతాబ్ది ఉత్సవాలు జరుపుకొంటున్న ఆర్ఎస్ఎస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పేదల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు ఆర్ఎస్ఎస్ కృషి చేస్తోందన్నారు. అసత్యంపై సత్యం, అన్యాయంపై న్యాయం, అధర్మంపై ధర్మం గెలుస్తుందన్నారు. 'నది తన ప్రవాహంతో అనేక భూముల్లో పచ్చదనం పెంచుతుంది. నదీ ప్రవాహంలా ఆర్ఎస్ఎస్ కూడా ప్రజలకు సేవ చేస్తోంది. విద్య, వైద్యం, రైతులకు అనేకవిధాలుగా సంఘ్ సేవలు అందిస్తోంది. మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తోంది. ఆర్ఎస్ఎస్ చేసే ప్రతి పనిలో నేషన్ ఫస్ట్ అనేది కన్పిస్తోంది. గతంలో సంస్థ స్ఫూర్తిని అణచివేసేందుకు తప్పుడు కేసులు బనాయించడం, నిషేధించడం వంటి అనేక ప్రయత్నాలు జరిగాయి. అయినా ఆర్ఎస్ఎస్ అన్నింటినీ తట్టుకొని నిలబడింది' అని మోదీ పేర్కొన్నారు. అనేక సవాళ్లు ఎదుర్కొన్నప్పటికీ ఈ సంస్థ నేటికీ బలంగా నిలబడిందన్నారు. అవిశ్రాంతంగా దేశానికి, సమాజానికి సేవ చేస్తోందన్నారు. వారి ప్రయత్నాలు దేశంపై ఉన్న భక్తి, త్యాగం, నిబద్ధతకు నిదర్శనమన్నారు. తాజాగా విడుదల చేసిన రూ.100 నాణెంపై ఓవైపు జాతీయచిహ్నం.. మరోవైపు భారతమాత చిత్రం ఉంటుందన్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో మన కరెన్సీపై భరతమాత ఉండటం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. మరోవైపు ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భందా ప్రధాని మోదీ



ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతీయులను చొరబాటుదారుల నుంచి రక్షించేందుకే డెమెగ్రఫిక్ మిషన్ చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించిన సంగతి తెలిసిందే.అదీకాక వచ్చే ఏడాది బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో వరుసగా మరోసారి పాలనా పగ్గాలు చేపట్టాలని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అడుగులు వేస్తున్నారు. ఆ క్రమంలో ముస్లింలు అధికంగా ఉన్న బంగ్లాదేశ్ నుంచి ఓట్ల కోసం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ చీఫ్ మమతా బెనర్జీ చొరబాటుదారులను ప్రోత్సహిస్తున్నారని ప్రధాని మోదీ గతంలో విమర్శించిన విషయం విదితమే.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

## ఉభయ తెలుగు రాష్ట్రాలకు వర్షసూచన

**విశాఖపట్టణం, అక్టోబర్ 1:** ఏపీ, తెలంగాణ రాష్ట్రాలను వరుణుడు ఏమాత్రం వదిలిపెట్టడం లేదు. మొన్నటి వాయుగుండం ప్రభావం పూర్తిగా తగ్గక ముందే.. మరో అల్పపీడనం కదలికలు ప్రారంభించింది. ఇది వాయుగుండంగా మారే అవకాశముందని, వచ్చే నాలుగు రోజులపాటు రెండు రాష్ట్రాల్లోనూ వర్షాలు తప్పవని వాతావరణశాఖ హెచ్చరించింది. గత కొన్ని నెలలుగా ఏపీ, తెలంగాణలో వర్షాలే ప్రధాన సమస్యగా మారాయి. కాలం మారినా వానలు మాత్రం ఆగడంలేదు. కొన్నిచోట్ల కుండపోతగా కురుస్తూ జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయి. ఇటీవల బంగాళాఖాతంలోని వాయుగుండం కారణంగా రెండు మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిశాయి. ఇప్పుడు మళ్లీ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. విపత్తుల నిర్వహణ సంస్థ సమాచారం ప్రకారం, పశ్చిమమధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఈ అల్పపీడనం వాయువ్య దిశగా కదిలి గురువారానికి వాయుగుండంగా బలపడనుంది. శుక్రవారం ఉదయానికి ఇది దక్షిణ ఒడిశా ? ఉత్తరాంధ్ర తీరాలను తాకే అవకాశం ఉంది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో వారం రోజులపాటు వర్షాలు కురుస్తాయని అంచనా. ముఖ్యంగా పార్వతీపురం మన్యం, అల్లూరి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, నెల్లూరు, తిరుపతి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఏలూరు, కృష్ణా జిల్లాల్లోనూ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రాగల 12 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది.

అనంతరం తీవ్ర వాయుగుండంగా మారి .. ఎల్లుండి ఉత్తర కోస్తా, దక్షిణ ఒడిశా మధ్య తీరం దాటే అవకాశముందని పేర్కొంది. దీని ప్రభావంతో ఇవాళ విజయనగరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, యానాం, కోనసీమ, ఉభయగోదావరి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశముందని అధికారులు వెల్లడించారు. ఇవాళ ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, అల్లూరి, మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో



భారీ వర్షాలు కురిసే అవకాశముందన్నారు. మత్స్యకారులు నాలుగు రోజుల పాటు వేటకు వెళ్లవద్దని సూచించారు. తీర ప్రాంతాల్లోని అన్నిపోర్టులకు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మరోవైపు తెలంగాణలోనూ మూడు నుంచి నాలుగు రోజుల వరకు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని, గురువారం, శుక్రవారం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది.

# ఏపీకి కేంద్రీయ విద్యాలయాల కేటాయింపు

## ప్రధాని మోడీ కి కృతజ్ఞతలు తెలిపిన సిఎం చంద్రబాబు

**అమరావతి,అక్టోబర్1:** ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రీయ విద్యాలయాలు కేటాయిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేబినెట్ కమిటీ కీలక నిర్ణయం తీసుకోవడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీతోపాటు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని విద్య వ్యవస్థ అభివృద్ధికి దోహద పడుతుందని.. అలాగే గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలు సరి అవుతాయని ఆయన అభిప్రాయపడ్డారు.కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు అవసరమైన సౌకర్యాలు సైతం వీటి ద్వారా తీరుతాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం సీఎం చంద్రబాబు తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. తన ట్వీట్‌ను ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌లకు సీఎం చంద్రబాబు ట్యాగ్ చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మంగ సముద్రం, కుప్పం మండలంలోని బైరుగానిపల్లె, శ్రీకాకుళం జిల్లాలోని పలాస, రాజధాని అమరావతిలోని శాఖమూరులో ఈ కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం బుధవారం ఆమోద ముద్ర వేసింది. అలాగే తెలంగాణ రాష్ట్రానికి సైతం నాలుగు కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఒకటి. ములుగు జిల్లా కేంద్రంలో ఒకటి, జగిత్యాల జిల్లా రూరల్ మండలం చెల్గల్, వనపర్తి జిల్లా - నాగవరం శివారు ప్రాంతంలో ఒకటి ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో 57 కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటుకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పచ్చ జెండా ఊపిన సంగతి తెలిసిందే.



# ఏడుకొండల వాడా.. గోవిందా..! గోవింద..

## రథోత్సవంలో ఊరేగిన మలయప్పస్వామి... నేటితో ముగియనున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**తిరుమల,అక్టోబర్ 1:** శ్రీవారి బ్రహ్మోత్సవాలు తిరుమలలో వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం మహా రథోత్సవాన్ని నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి తిరుమాడ వీధుల్లో విహరించారు. గోవింద నామస్మరణతో భక్తులు రథాన్ని లాగారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు పారవశ్యంతో.. గోవిందానామస్మరణతో వీధులు మార్మోగాయి. స్వామివారికి కర్పూర హారతులిచ్చి? నైవేద్యాలు సమర్పించారు. అనాది నుంచి రాజులకు రథసంచారం ఆనవాయితీగా వస్తోంది. తిరుమల మాడ వీధుల్లో శ్రీహరి గరుడధ్వజుడై నాలుగు గుర్రాలతో కూడిన రథంపై విహరిస్తున్నాడు. బ్రహ్మోత్సవాల సమయంలో జరిగే ఈ రథోత్సవం ప్రసిద్ధమైంది. తిరుమాఢ వీధుల్లో రథంపై ఊరేగుతున్న శ్రీనివాసునికి భక్తితో నమస్కరిస్తూ ఓం నమో వేంకటేశాయ నామస్మరణ చేస్తున్నారు భక్తులు. తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజైన బుధవారం ఉదయం 7 నుండి 9 గంటల వరకు ఉభయదేవేరులతో కూడిన శ్రీమలయప్ప స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి రథాన్ని లాగారు.బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజున ఉభయ దేవేరులతో మలయప్పస్వామిని మహోన్నత రథంపై అధిష్ఠింపజేసి ఆలయ వీధులలో విహరింప జేశారు. శ్రీవారికి భక్తులు అడుగ డుగునా నీరాజనాలు సమర్పించారు. గోవింద నామ స్మరణతో ఆలయ మాడవీధులు మారు మోగాయి. అనాదికాలం నుండి రాజులకు రథసంచారం ప్రసిద్ధం. యుద్దాలలో కూడా విరివిగా రథసంచారం జరిగినట్లు భారతాది గ్రంథాలు వివరిస్తున్నాయి. శ్రీహరి గరుడధ్వజుడై నాలుగు గుర్రాలతో కూడిన రథంపై విహరిస్తాడు. ఇక ప్రసిద్ధ దేవాలయాలలో ఉత్సవవేళలో దేవుని ఉత్సవమూర్తిని రథంపై ఉంచి ఊరేగించే ఆచారం, ఆగమశాస్త్ర సిద్ధమై బహుళ ప్రచారంలో ఉంది.తిరుమలలో రథోత్సవం అన్నివిధాలా ప్రసిద్ధమైంది. 'రథస్థం కేశవం దృష్ట్వా పునర్జన్మనవిద్యతే ' అన్న ఆర్షవాక్కులు రథోత్సవం మోక్షప్రదాయకమని వివరిస్తున్నాయి. తిరుమాడ వీధులలో రథాన్ని లాగేటప్పుడు ప్రమాదాలు జరుగకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. రథానికి తాళ్ళుకట్టి వీధులలో భక్తులు, అధికారులు అందరూ రథాన్ని ముందుకు లాగారు. రథోత్సవానికి విశిష్టమైన ఆధ్యాత్మికార్థం ఉంది. కఠోపనిషత్తులో ఆత్మకు, శరీరానికీ ఉండే సంబంధాన్ని రథరూపకల్పన తో వివరించడం జరిగింది. ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూలశరీరం వేరనీ, సూక్ష్మశరీరం వేరనీ, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. రథోత్సవంలో ముఖ్యంగా కలిగే తత్త్వజ్ఞానమిదే. భక్తులు రథాన్ని లాగుతారు, కానీ, అన్నమయ్య సకలజీవులలో అంతర్యామిగా ఉన్న పరమాత్మ తనరథాన్ని తానే లాగుతున్నాడని అనడం సముచితం.ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, జెఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో మురళి కృష్ణ, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

### నేటితో ముగియనున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలు

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో చివరి రోజైన



అక్టోబర్ 2వ తేదీ గురువారం జరుగనున్న చక్రస్నానం సందర్భంగా శ్రీవారి పుష్కరిణిలో టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తనిఖీలు నిర్వహించారు. పుష్కరిణి ప్రాంతంలోని నలువైపులా జేఈవో వి. వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, సివిఎస్వో కె.వి.మురళీ కృష్ణలతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, భక్తులు పుష్కరిణిలోకి ప్రవేశించేందుకు, తిరిగి వెలుపలికి వెళ్లేందుకు వీలుగా గేట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టిటిడి అధికారులు, విజిలెన్స్, పోలీసులు సమిష్టిగా సమన్వయం చేసుకుని భక్తులకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని, ఉదయం 6 గంటల నుండి 9 గంటల మధ్య శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారి ఉత్సవ మూర్తులకు, చక్రత్తాళ్వార్‌కు స్నపనతిరుమంజనం, చక్రస్నానం నిర్వహిస్తామని తెలిపారు.చక్రస్నానం రోజున రోజంతా పవిత్ర ఘడియలు ఉంటాయని భక్తులు ఎప్పుడైనా పుష్కరిణిలో పవిత్ర స్నానం ఆచరించవచ్చని ఈవో విజ్ఞప్తి చేశారు. పుష్కరిణి ప్రాంతంలో నిర్దేశిరచిన గేట్ల ద్వారా ప్రవేశించాలని, భక్తులు సంయమనం పాటించి టిటిడికి సహకరించాలన్నారు. టిటిడి సూచించిన నిబంధనల మేరకు గ్యాలరీలలోని భక్తులు దశలవారీగా పుష్కరిణిలోకి ప్రవేశించేలని కోరారు. చక్రస్నానం సందర్భంగా 1,000 మంది పోలీసులు, 1300 మంది టిటిడి విజిలెన్స్ విభాగం ఆధ్వర్యంలో, ఎన్.డి.ఆర్.ఎఫ్, ÷ర్, తదితర విభాగాల నుండి 140 మందితో పటిష్ట చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పుష్కరిణిలో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పుష్కరిణిలో ఈతగాళ్లను, బోటును అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. చక్రస్నానాన్ని భక్తులు వీక్షించేందుకు వీలుగా ఆలయ పరిసరాల్లో ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమావేశంలో టిటిడి సిఈ టి.వి. సత్యనారాయణ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలు కల్పిస్తాం

(మొదటి పేజి (తరువాయి)



ప్రయాణం చేయవచ్చునని, పథకం ప్రారంభించిన 45 రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 10 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు అని చెప్పారు. డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చింది టిడిపి ప్రభుత్వం అని చెప్పారు. డ్వాక్రా రుణాలు తీసుకున్న ఆడ బిడ్డలు తిరిగి కడుతున్నారని, పెద్ద పెద్ద వాళ్లు తీసుకున్న రుణాలు కట్టలేదు గానీ.. ఆడబిడ్డలు మాత్రం తిరిగి చెల్లిస్తున్నారు అని చంద్రబాబు వివరించారు. ఆదాయాన్ని పెంచడం కోసం కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, రైతు ఆదాయం పెరగాలి అని చెప్పారు. ఒకప్పుడు రైతును పట్టించుకునే పరిస్థితి లేదు అని అన్నారు. ఆహారపు అలవాట్లు మారాలన్నారు. విజయనగరం జిల్లా పేదరికంలో ఉందని, తగినంత సాగునీరు లేదు? కానీ కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని అన్నారు. ఇప్పటికే రైతు భరోసా తో ఒక్కో రైతుకు రూ.6 వేలు వేశామన్నారు. ఇంకా రూ.14 వేలు వేస్తామని ప్రకటించారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఏడాదిలోనే మెగా డీఎస్సీ నిర్వహించాం అని చెప్పారు. యువతకు అండగా ఉంటానన్నారు. ఉద్యోగాలు కల్పించే బాధ్యత తనది అని హామీ ఇచ్చారు. ఈ 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలిచ్చామని తెలిపారు. ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయనీ, తద్వారా 9 లక్షల ఉద్యోగాలు వస్తాయని సిఎం చంద్రబాబు వివరించారు.

# జైలులో ఉగ్రవాదిలా చూశారు

(మొదటి పేజి (తరువాయి)

నాపై కేసులు పెట్టారు. ఇలా అక్రమ కేసులు పెట్టి సాధించింది ఏంటి?.. పైశాచిక ఆనందం తప్ప మరేమీ లేదు. నన్ను అరెస్ట్ చేసి నా తల్లిదండ్రులను మానసిన వేదనకు గురి చేశారు. 73 రోజులు.. దాదాపు రెండు నెలలు జైల్లో పెట్టారు. గౌరవ కోర్టు నాకు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ ఆర్డర్ లో కోర్టు చెప్పినవన్నీ నిజాలే. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నా. చివరిగా ఒకటే చెబుతున్నా.. నేను ఎక్కడా వెనక్కి తగ్గేది లేదు. ప్రజలు అందరూ గమనిస్తున్నారు. ప్రభుత్వం చేయాల్సిన పనులు పక్కన పెట్టి డైవర్షన్ చేస్తున్నారు. నాకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు.ఎప్పుడు తెలుగుదేశం పార్టీ అధికారం ఉన్నా.. తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారు. 2014-2019 మధ్య కూడా నాపై తప్పుడు కేసులు పెట్టారు. టీడీపీ అధికారంలో ఉన్న ప్రతీసారి.. ఇబ్బందులు పెడుతూనే ఉన్నారు. రకరకాల అక్రమ కేసులు పెట్టి.. డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారు. నన్ను జైలులో దారుణంగా చూశారు. ఏదో టెర్రరిస్టు మాదిరిగా ట్రీట్ చేశారు. ఎవరితో నన్ను మాట్లాడనివ్వలేదు. సీసీ కెమెరాలతో నిఘా పెట్టారు. విజయవాడ నుంచి మానిటరింగ్ చేశారు, అధికారులు కూడా భయపడే పరిస్థితి ఉండేది. నాతో ఒక్క అధికారి కూడా మాట్లాడలేదు. కోర్టు ఆదేశాలు ఇచ్చేవరకు జైలు అధికారులు వసతులు కల్పించలేదు. నన్ను కలిసే వారిపై కూడా నిఘా పెట్టారు. వ్యక్తికి ఉండాల్సిన ప్రాథమిక హక్కులను కూడా ఉల్లంఘించారు' అని చెప్పుకొచ్చారు.

# అక్టోబర్‌లో సిఎం విదేశీ పర్యటన



**అమరావతి,అక్టోబర్1:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటనకు ముహూర్తం ఖరారు అయింది. అక్టోబర్ 22 నుంచి 24వ తేదీ వరకు దుబాయ్, అబుదాబి, యూఏఈలలో సీఎం చంద్రబాబు పర్యటించనున్నారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నం వేదికగా పార్టనర్ షిప్ సమ్మిట్ -2025 జరగనుంది. ఈ సమ్మిట్‌కు విదేశీ పెట్టుబడుదారులను ఆహ్వానించేందుకు ఆయా దేశాల్లో సీఎం చంద్రబాబు పర్యటించనున్నారు. రియల్ ఎస్టేట్స్, భవన నిర్మాణం, లాజిస్టిక్స్ తదితర రంగాల్లో పెట్టుబడులను సీఎం చంద్రబాబు ఆహ్వానించనున్నారు. అలాగే రవాణా, ఫైనాన్స్ సర్వీసెస్, ఇన్నోవేషన్స్ రంగాల్లో సైతం పెట్టుబడుదారులకు ఆయన స్వాగతం పలకనున్నారు. ఈ విదేశీ పర్యటనకు సీఎం చంద్రబాబు వెంట మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్దన్ రెడ్డిలతోపాటు పరిశ్రమలు, పెట్టుబడులు, ఏపీఐఐసీ విభాగాలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు వెళ్లనున్నారు. సీఎం చంద్రబాబు చేస్తున్న ఈ విదేశీ పర్యటనకు జీఏడీ పొలిటికల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా బుధవారం అనుమతులు ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# జూబ్లీ హిల్స్ ఎన్నికపై కసరత్తు



**హైదరాబాద్,అక్టోబర్ 1:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించిన కసరత్తును కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌తో పాటు జూబ్లీహిల్స్ ఎన్నిక షెడ్యూల్ కూడా వస్తుంది కాబట్టి.. కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థి ఎంపికపై ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగానే ఈరోజు ఉదయం సీఎం రేవంత్ రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ భేటీ అయ్యారు. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికల అభ్యర్థులతో పాటు జూబ్లీహిల్స్ అభ్యర్థిపై చర్చ జరిగింది. ఈ నెల 6న ఏఐసీసీలో స్క్రీనింగ్ కమిటీ సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలో స్క్రీనింగ్ కమిటీ సమావేశంకు ముందే అభ్యర్థుల ఎంపికను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థి ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. దీనిపై నివేదిక ఇవ్వాలని ముగ్గురు మంత్రులకు ఆయన సూచించారు. తాజా రాజకీయ పరిస్థితులను వివరిస్తూ.. నివేదికలో అభ్యర్థుల పేర్లు, వివరాలు ఉండాలని పేర్కొన్నారు. గెలుపు గుర్రాన్ని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నిలబెట్టాలన్న కోణంలోనే నివేదిక ఉండాలని సీఎం పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికశాతం స్థానాలను కైవసం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ అంశంలో ఇన్‌ఛార్జ్ మంత్రులతోపాటు ఎంపీల భాగస్వామ్యంతో వెళ్లాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా సమావేశమై ఈ అంశంపై చర్చించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్, తుమ్మల నాగేశ్వర రావు జిల్లా ఇన్‌ఛార్జిలుగా ఉన్నారు. టికెట్ ఆశిస్తున్న అభ్యర్థుల జాబితాను సిద్ధం చేయాలని జిల్లా ఇన్‌ఛార్జిలకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అలానే గెలుపు కోసం అనుసరించే ప్రణాళికలను కూడా సిద్ధం చేయాలని సూచించారు. ఇక్కడ బీసీ అభ్యర్థిని రంగంలోకి దించుతారా? లేదా ఓసీకి అవకాశం ఇస్తారా? అన్నది ఇంకా క్లారిటీ లేదు. బీసీ కోటాలో అంజాన్ కుమార్ యాదవ్, నవీన్ యాదవ్, బొంతు రామ్మోహన్ రేసులో ఉన్నారు. రెడ్డి కోటలో సీఎస్ రెడ్డి, రంజిత్ రెడ్డిలు ఉన్నారు.


సనప గ్రామంలో కొలువుదీరిన వసికేరప్ప స్వామి

## నవరాత్రి వేడుకల సందర్భంగా సనపలో అన్నదానం

**ఆత్మకూరు, అక్టోబర్ 1:**
మండల పరిధిలోని సనప గ్రామంలో శ్రీ శ్రీ ఓసికేరప్ప స్వామి గుడి దగ్గర శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దసరా వేడుకల సందర్భంగా తొమ్మిది రోజులపాటు శ్రీశ్రీ మాధవ రాజుల స్వామి చరిత్ర ఉరుముల వారితో చెప్పించారు. గత పది రోజులుగా కథా కాలక్షేపం జరిగింది. బుధవారంతో కథా కాలక్షేపం ముగిసింది. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కలిసికట్టుగా అందరూ పాల్గొన్నారు.


సనప గ్రామంలో అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం


చాముండేశ్వరి అమ్మవారు, శివ బాలయోగి ఆశ్రమంలో రాజరాజేశ్వరిగా అమ్మవారు, కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారు, శ్రీ వేద గాయత్రీ మాత, పాత ఊరు కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారికి వజ్రాల చీర అలంకారం, శ్రీ రేణుక యల్లమ్మ

# రాజరాజేశ్వరిగా దర్శనమిచ్చిన అమ్మవారు

**అనంతపురం కల్చరల్, అక్టోబర్ 1:**
శ్రీ శృంగేరి శారదా శంకర మఠంలో శారదా పరమేశ్వరి చాముండా అలంకరణతో భక్తులు కు దర్శనం ఇస్తోంది. యాగశాలలో వేద పండితులు కలశ పూజ, రుద్రాభిషేకం, గణపతి అథర్వశీర్ష హెూమం21 సార్లు,చండీ హెూమం, రుద్ర హెూమం, కుమారీ పూజ, సువాసినీ పూజ పూర్ణాహుతి,మహా మంగళహారతి, భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. సువాసినులు లలిత సహస్రనామ పారాయణం చేసారు. సాయంత్రం ఊంజల్ సేవ, రథోత్సవం నయన మనోహరంగా సాగింది. ఉమానగర్.లోని శ్రీ రేణుక యల్లమ్మ దేవాలయంలో లేస్‌ల అలంకారంలో దర్శనమిచ్చారు. పాతఊరు జగజ్జననివాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారికి వజ్రాల చీర ధరించి అలంకరించుకొని దర్శనమిచ్చారు. తపోవనం శ్రీ వేద గాయత్రీ దేవాలయంలో శ్రీ వేద గాయత్రీ అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. హెచ్ ఎల్ సి కాలనీ శ్రీకొల్లాపూర్ మహాలక్ష్మి అమ్మవారు మహిషాసుర మర్ధిని రూపములో దర్శనమిచ్చారు. హెచ్‌ఎల్‌సి కాలనీలోని శ్రీ చాముండేశ్వరి అమ్మవారు అష్టలక్ష్ములుగా దర్శనం ఇచ్చారు. శివబాల యోగి మహరాజ్ అనంతేశ్వర స్వామివారికి పంచామృత సహిత ఏకవార రుద్రాభిషేకం, పుష్పార్చన, మహా మంగళహారతి తదుపరి తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. సాయంత్రం అనంతేశ్వరి దేవి రాజరాజేశ్వరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు.


శంకరమఠంలో పూర్ణాహుతికి తీసుకొని వస్తున్న దృశ్యం

## జీఎస్టీ 2.0పై అవగాహన

**ఆత్మకూరు, అక్టోబర్ 1:**
మండల కేంద్రంలో జీ.ఎస్.టీ. 2.0పై మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల వ్యవసాయాధికారి, తహసీల్దార్, పంచాయతీ సెక్రటరీ, మండల నాయకుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని ఇంటింటికి వెళ్లి సెప్టెంబర్ 22 వ తారీఖు నుండి తగ్గిన జీ. ఎస్. టీ. రేట్ల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ రకమైన కార్యక్రమాలు విధిగా అన్ని గ్రామాలలో నిర్వహించి ప్రజలకు సరైన అవగాహన కల్పించాలని పంచాయతీ సెక్రటరీలకు, జీ. ఎస్. డబ్ల్యూ సిబ్బందికి అధికారులు సూచించారు.

## మహిషాసురమర్ధని అలంకారంలో శ్రీ తగ్గుపర్తమ్మ

**బెళుగుప్ప, అక్టోబర్ 1 :**
బెళుగుప్ప మండలం పరిధిలోని తగ్గుపర్తి గ్రామంలో కొలువైన శ్రీ తగ్గుపర్తమ్మ అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి . శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బుధవారం శ్రీ తగ్గుపర్తమ్మ అమ్మవారు మహిషాసుర మర్దని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.బుధవారం ఉదయమే అర్చకులు రాంబాబు స్వామి ఆధ్వర్యంలో శ్రీ తగ్గుపర్తమ్మ



అమ్మవారి మూల విరాట్ కు పంచామృతాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని సామూహిక కుంకుమార్చన, పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు

### మహిషాసుర మర్దని అలంకారంలో శ్రీ గౌరీ దేవి..

**బెళుగుప్ప, అక్టోబర్ 1 :**
బెళుగుప్పలోని శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు.బుధవారం అర్చకులు చిరంజీవి స్వామి ఆధ్వర్యంలో శ్రీ మంజునాథ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు కలశాన్ని ఏర్పాటు చేసి గౌరీదేవి ని మహిషాసుర మర్దని అలంకారంలో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహిళలు ఒకే రకమైన నీలం చీరలు ధరించి సామూహిక కుంకుమార్చన, అష్టోత్తర శతనామావళి, లలితా సహస్రనామం, మహాశివపురాణం చదివారు. పూజలు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణతో అలంకరించారు.




శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో నవరాత్రి పూజల్లో పాల్గొన్న మహిళలు



## ఆశ్వవాహనంపై విహరించిన శ్రీవారు

**అనంతపురం కల్చరల్, అక్టోబర్ 1:**
శ్రీవారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆర్ యఫ్ రోడ్డులోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఆలయ అర్చకులు ఉదయం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారు పట్టు వస్త్రాలను ధరించి బంగారు ఆభరణాలతో అశ్వ పై అధిరోహించి భక్తులను సాక్షాత్కరించారు.

# జీఎస్టీ సంస్కరణలతో దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ర్యాలీ.. డిఎల్ డిఓ విజయలక్ష్మి .

**పామిడి,అక్టోబర్ 1:**
ప్రతిఒక్కరూ దేశీయ ఉత్పత్తులను కొనుగోలు చేస్తూ దేశాభివృద్ధిలో బాగస్వాములు కావాలని గుంతకల్లు డిఎల్ డిఓ విజయలక్ష్మి పిలుపునిచ్చారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అంటూ బుదవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పేద మధ్య తరగతి వర్గాలకు వ్యవసాయ విద్యా వ్యాపార రంగాలకు ఎన్డీఏ ప్రభుత్వం సూపర్ గిఫ్ట్ ఇచ్చిందన్నారు. జీఎస్టీ సంస్కరణలతో దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవ్వటం తద్వార ప్రజల జీవితాల్లో అనేక మార్పులు సంభవిస్తాయనిన్నారు.

**శానిటేషన్ సిబ్బంది పాత్ర కీలకం..**
ప్రజారోగ్యాల పరిరక్షణలో శానిటేషన్ సిబ్బంది పాత్ర కీలకం అంటూ వారందిస్తున్న సేవలను గుంతకల్లు డిఎల్ డిఓ విజయలక్ష్మి కొనియాడారు. దసరా పర్వదినాన్ని పురష్కరించుకుని గ్రామపంచాయతీ కార్యాలయం నందు శానిటేషన్ సిబ్బందికి నిత్యవసర సరుకులు దుస్తులను పంపిణీ చేశారు. సంపాదన శాశ్వితం కాదని జీవితాన్ని సంతోషంగా గడపటం ముఖ్యం అన్నారు. ఎంపిడిఓ తేజోష్ణ, డిప్యూటీ ఎంపిడిఓ అశ్వర్థమనాయుడు, మండల వ్యవసాయ అధికారి విజయకుమార్, ఏపీఓ ఆదినారాయణమ్మ, టిడిపి నాయకులు ముసలిరెడ్డి, జింకల సంజీవకుమార్ తదితరులు పాల్గొన్నారు.


శానిటేషన్ సిబ్బందికి నిత్యావసర సరుకులు, దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం


సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## కన్నుల పండువగా పెద్దమ్మ తల్లి నగరోత్సవం

**అనంతపురం కల్చరల్, అక్టోబర్ 1:**
దసరా ఉత్సవాలలో భాగంగా జేఎన్టీయూ వద్ద ఉన్న పెద్దమ్మ తల్లి భక్తులకు సాక్షాత్కరించారు. ఊరేగింపులో మహిళలు కోలాటం ఆడుతూ ఉంటే భక్తులు హారతులతో నీరాజనం పలికారు.


కోలాటం ఆడుతున్న భక్తులు

# ఎన్టీఆర్ పింఛన్ల లబ్ధిదారులకు ఒకరోజు ముందే దసరా పండుగ


బెళుగుప్పలో పింఛన్లను లబ్దిదారులకు వెల్ఫేర్ అసిస్టెంట్ భార్గవి తో కలసి అందిస్తున్న టీడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున

## లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం.. చంద్రబాబు చల్లగా ఉండు అంటూ ఆశీర్వాదం.. టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున..

**బెళుగుప్ప, అక్టోబర్ 1:**
ఎన్టీఆర్ భరోసా పింఛన్ల లబ్ధిదారులకు ఒకరోజు ముందుగానే దసరా పండుగ వచ్చిందన్న సంతోషం వారి కళ్ళల్లో కనిపిస్తోందని టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున పేర్కొన్నారు. బుధవారం బెళుగుప్ప మండలం పరిధిలోని వివిధ గ్రామాలలో స్థానిక టీడీపీ నాయకులతో కలిసి సంబంధిత అధికారులు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు ఇళ్ల వద్దకు వెళ్లి అందజేశారు.
బెళుగుప్పలో టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మాజీ ఎంపీటీసీ కంచిరాముడు, ఇతర నాయకులు, నరసాపురం గ్రామంలో టీడీపీ మండల కన్వీనర్ నరసాపురం ప్రసాద్, ఆ గ్రామ నాయకులు, ఆవులెన్న గ్రామంలో సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, స్థానిక నాయకులు, అధికారులతో కలిసి బుధవారం ఉదయమే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ గురువారం దేశవ్యాప్తంగా దసరా పండుగ జరుపుకుంటే, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల లబ్ధిదారులకు మాత్రం ఒకరోజు ముందే బుధవారమే దసరా పండుగ వచ్చినంత ఆనందం వారి కళ్ళల్లో కనిపిస్తోందన్నారు.
సీఎం చంద్రబాబు నాయుడు వందేళ్లు చల్లగా ఉండాలంటూ పింఛన్ల లబ్ధిదారులు ఆశీర్వదిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలను అందించడం తో పాటు పింఛన్లను టెన్షన్ గా 1 వ తేదీ ఉదయమే లబ్ధిదారులకు అందుతుందన్నారు.
మంత్రి పయ్యావుల కేశవ్ సహకారంతో బెళుగుప్ప తో పాటు, వివిధ గ్రామాలలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని గుర్తు చేశారు. ఉత్సాహంగా నాయకులు, సంబంధిత అధికారులు ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లను అందజేస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు...


నరసాపురం గ్రామంలో ఎన్టీఆర్ పెన్షన్ల లబ్దిదారులకు పింఛన్ ను అందజేస్తున్న మండల కన్వీనర్ ప్రసాద్.



ఆవులెన్న గ్రామంలో ఇంటి వద్దనే ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అధికారులతో కలిసి అందిస్తున్న గ్రామ సర్పంచ్ రామ్మోహన్ చౌదరి
బెళుగుప్పలో పింఛన్ పంపిణీ చేస్తున్న మాజీ ఎంపీటీసీ కంచి రాముడు

## విద్యుత్ షాక్‌తో కూలీ మృతి

**ఆత్మకూరు, అక్టోబర్ 1:**
మండల పరిధిలోని పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ గోశాలలో బుధవారం కూలి పనికి వచ్చి కుర్లపల్లి గ్రామ నివాసి సంజీవులు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై మృత్యు వాతపడ్డాడు. ఈ విషయమై ఆలయ అధికారులు పోలీసులకు సమాచారం అందించారు.


విద్యుత్ షాక్‌తో మృత్యువాత పడిన సంజీవులు


మహిషాసురుడి పాత్రలో మద్దనకుంట ఎంపీటీసీ హనుమంతరాయ

## అలరించిన దేవి మహత్యం నాటకం

**మహిషాసురుడి పాత్రలో ఆకట్టుకున్న మద్దనకుంట ఎంపీటీసీ హనుమంతరాయ ..**

**అమరాపురం, అక్టోబర్ 1:**
అమరాపురం శ్రీ చోళమాంబ దేవి ఆలయం ఆవరణలో మంగళవారం రాత్రి దేవి మహత్యం పౌరాణిక నాటకం ప్రదర్శించారు. మహిషాసురిడి పాత్ర పోషించిన మద్దనకుంట ఎంపీటీసీ హనుమంతరాయ కళాకారులను పోషకులను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఆయన ప్రదర్శించిన ఘాంభీర్యం, మాటలు, నృత్యం చూపరులకు ఎంతగానో ఆకట్టుకుంది. మద్దనకుంట, పులి కుంట, వీరాపురం, అమరాపురం గ్రామాల నుండి నాటకాన్ని చూడడానికి తండోపతండాలుగా కళాకారులు, ప్రజలు తరలివచ్చారు

## 4 నుంచి వెలిచెలమలలో చిన్న కుళ్ళాయిస్వామి ఉరుసు

**నంబులపూలకుంట, అక్టోబర్ 1:**
మండల పరిధిలోని వెలిచెలమల గ్రామంలో శనివారం నాలుగో తేదీ నుండి ఆదివారం ఐదవ 5తేదీ వరకు చిన్నకుళ్ళాయిస్వామి ఉరుసు మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు వివరించారు. కార్యక్రమంలో భాగంగా నాలుగో తేదీ ఉదయం పేరు భావి వద్ద నుంచి వివిధ కళాకారుల ప్రదర్శనలు, మేళ తాళాలతో చిన్న కుళ్ళాయి స్వామి ఉరుసు కార్యక్రమం ప్రారంభమవుతుందని నిర్వాహకులు తెలిపారు. పానకం దుత్తలు, చెక్కభజనలు, కీలుగుర్రాలతో గంధం మెరమని కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. అదే రోజు రాత్రి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తెల్లవారుజామున 3 గంటలకు అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఆదివారం ఉదయం 8 గంటలకు అన్న ప్రసాద వితరణ .కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.


హంద్రీనీవా కాలువ గండని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

## హంద్రీనీవా కాలువ పరిశీలన

**ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్..**

**తలుపుల, అక్టోబర్ 1:**
గండి పడిన హంద్రీనీవా 14వ ప్యాకేజీ కాలువను కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ బుధవారం పరిశీలించారు. మండలం గుండా నంబుల పూలకుంట మండలంలోకి వెళ్తున్న కృష్ణానది నీరు కొండారెడ్డి చెరువు సమీపంలో గండి పడి నీరు కొండారెడ్డి చెరువు లోకి చేరుతున్న విషయం తెలుసుకుని ఎమ్మెల్యే ఆప్రాంతాన్ని పరిశీలించారు. కొండారెడ్డి చెరువును హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా నది నీటి తో నింపడానికి పైపులు ఏర్పాటు చేసి చెరువులోకి నీటిని వదిలిన విషయం తెలిసిందే.. కాగా పైపులు ఏర్పాటు చేసిన ప్రాంతంలో కాలువ మట్టితో పాటు పైపులు కొట్టుకుపోయి నీరు చెరువుకు చేరుతున్న దృశ్యం ను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించి కాలువ ద్వారా నీరు సక్రమంగా వెళ్లేలా చూడాలని కోరారు.


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

## జీఎస్టీ తగ్గింపుతో రైతులకు మేలు

**ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్..**

**తలుపుల, అక్టోబర్ 1:**
ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడంతో రైతులకు చాలా లాభం కలిగిందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. వ్యవసాయ పనిముట్లు పై ధరలు తగ్గాయన్నారు. బుధవారం ఆయన మండలంలోని కురుగుట్టపల్లిలో జరిగిన సభలో మాట్లాడుతూ. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కూటమి నాయకులు పర్వీన్ బాను, ముభారక్, రాజారెడ్డి, శంకర్ లతో. పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

# రైతుకు చేయూత కూటమి ప్రభుత్వం లక్ష్యం

**ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ..**

**నంబులపూలకుంట, అక్టోబర్ 1:**
రాష్ట్రంలోని రైతులందరికీ చేయూతనివ్వడమే ప్రభుత్వం లక్ష్యమని కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని కూటమి నాయకులు రోడ్ షో నిర్వహించిన సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు ప్రయోజనాలకే దృష్టి సారిస్తున్నారని తెలిపారు.


ఎమ్మెల్యే కందికుంటకు స్వాగతం పలుకుతున్న నాయకులు,

అంతేకాకుండా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల మాట తప్పకుండా ప్రజలందరికీ సూపర్ హిట్ పథకాలను అమలు చేశారని సూచించారు. కుటుంబానికి రూ. 15 వేల రూపాయల ఆదా, చిరు వ్యాపారులకు వివిధ రకాల బ్యాంకు రుణాలు అందించడంలో ముఖ్య మంత్రి చంద్రబాబుకే సాధ్యమని తెలిపారు వ్యవసాయ రంగానికి రైతులకు ట్రాక్టర్లు ,స్ప్రేయర్లు పైపులు సబ్సిడీపై అందించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని సూచించారు గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ఏ ఒక్క రైతుకు ప్రభుత్వం నుంచి పనిముట్లను అందించడంలో విఫలం అయ్యారని గుర్తు చేశారు. హంద్రీనివా కాలువ ద్వారా నీటినీ ప్రతి చెరువుకు నింపుతామని నెల రోజుల్లో ప్రతి గ్రామము నీటితో కళకళలాడాలని భరోసా కల్పించారు నంబలపూలకుంట మండలంలోని ధనియాన్ చెరువు, వంకమద్ది చెరువులకు త్వరలో హంద్రీనీవా కాలువ ద్వారా చెరువులను నీటితో నింపుతామనీ హామీ ఇచ్చారు. శ్రీ శక్తి పథకం ద్వారా ప్రతి మహిళా కుటుంబానికి ఆడపిల్లలు చదువుకోవడానికి ,పెళ్లిళ్లకు రూ. పదివేల నుంచి రూ. లక్ష రూపాయల వరకు పావలా వడ్డీ తో రుణం కల్పిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రజలందరూ సంక్షేమంగా ఉండాలన్నదే ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. కదిరి రాయచోటి రోడ్డు గత ప్రభుత్వం నాలుగు సంవత్సరాలు నుంచి కాలయాపన చేస్తూ గుంతల మయం ఏర్పడిన రోడ్డును గత ప్రభుత్వం విస్మరించందనితెలిపారు కేవలం సంవత్సర కాల పరిధిలో పూర్తిచేసిన ఘనత కూటమి ప్రభుత్వం దేనిని ఈ విషయాన్ని ప్రజలు


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి , తహసిల్దార్ దేవేంద్ర నాయక్ , ఎంపీడీఓ పార్థసారథి, మండల కన్వీనర్ చంద్రశేఖర్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి వంకమద్ది నరసింహులు, క్లస్టర్ ఇంచార్జి దండే రవి, మాజి జడ్పిటిసి కెపి అంజనప్ప నాయుడు, మాజీ సర్పంచ్ శ్రీరాములు నాయుడు, తెదేపా నాయకులు పాలగిరి మౌలా సాబ్, దండోరా రెడ్డప్ప, వంకమద్ది రవీంద్ర , ప్రభాకర్ రెడ్డి, రవీంద్ర ధనియాన్ చెరువు హనుమంత్ రెడ్డి, రెడ్డప్ప, హరి ప్రసాద్, బేల్దారి ప్రభాకర్, ఎస్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ట్రాక్టర్ ర్యాలీ

**నల్లమాడ, అక్టోబర్ 1:**
నల్లమాడ మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతన్నలు బుధవారం ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్ మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగానే ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించామన్నారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీపై తీసుకున్న నిర్ణయం మేరకు వ్యవసాయ పరికరాలైన ట్రాక్టర్లు, నాగళ్ళు,


సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమం ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

మడకలు, తుంపర, బిందు సేద్య పరికరాలు, తదితర వ్యవసాయ పనిముట్లు ధరలు తగ్గాయన్నారు. ఆధునిక వ్యవసాయంపై ఆధారపడిన రైతన్నలకు బాగా కలిసొచ్చే అంశం అన్నారు. రైతులు ఏవైనా వ్యవసాయ పనిముట్లు కొనేందుకు సంబంధిత దుకాణాల్లోకి, షో రూముల్లోకి వెళితే కచ్చితంగా జీఎస్టీ గురించి చర్చించాలన్నారు. ఎన్ డి ఏ హయాంలోనే రైతన్నలకు మంచి జరుగుతుందని పలువురు టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అబ్దుల్ రఫీ, పలువురు రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి రంగాచారి, వి ఏ ఏ, వీహెచ్ఏ, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

## రేపటినుంచి గంటాపురంలో శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు

**బత్తలపల్లి, అక్టోబర్ 1:**
మండలంలోని గంటాపురం గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో రూ. 1.20కోట్లు వెచ్చించి నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు 3వ తేదీ నుంచి మూడు రోజులు పాటు వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటి సభ్యులు, గ్రామ పెద్దలు తెలిపారు. బుధవారం గ్రామపెద్దలు విలేకర్లతో మాట్లాడుతూ రూ.30లక్షలు వెచ్చించి 3వ తేదీ శుక్రవారం నుంచి 5వ తేదీ ఆదివారం వరకు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు ఉంటాయన్నారు. 3వ తేదీ శుక్రవారం ఉదయం శ్రీగణపతి పూజ, స్వస్తి వాచనము, పంచగవ్వ మేశన ప్రాక్షణ, మత్విగ్వరనం, యాగశాల ప్రవేశం, కలశస్థాపన తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. సాయంత్రం అగ్ని ప్రతిష్ట దీక్షా హెూమం, జలాదివాసం. జపపారాయణములు, మూలమంత్ర జపం, మహామంగళ నీరాజనము ఉంటుందన్నారు. 4వ తేదీ శనివారం ఉదయం ప్రాతుకాల పూజ, శ్రీగణపతి నవగ్రహ సహిత మూల మంత్రహెూమములు, శ్రీ సుందరకాండ పారాయణము, ధ్వజప్రతిష్ట, సాయంత్రం మూల విగ్రహములు గ్రామోత్సవం, శివర కలశస్థాపన, శయ్యాది వాస దాన్యాది వాసములు, దీక్షాహెూమము, వేద స్వస్తి మహామంగళ నీరాజనము. 5న తేదీ ఆదివారం యంత్ర ప్రతిష్ట విగ్రహ ప్రతిష్టా హెూమము. ప్రాణప్రతిష్ట కక్షాన్ని శ్వాలమహాపూర్ణాహుతి.. శ్రీ సీతారామచంద్ర కళ్యాణము, మహా మంగళము నీరాజనము. అన్నప్రసాద


గంటాపురంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం

వితరణ జరుగుతుందన్నారు. భక్తులు విరివిగా హెూమాలలో పాల్గొని శ్రీసీతారామచంద్రస్వామి వారి కృపకు పాత్రులు కావాలనని కోరారు.

## 2025 మెగా డిఎస్సీలో మెరిసిన మడకశిర మణిరత్నాలకు ఘన సన్మానం

**రోళ్ల, ఆగష్టు 1 :**
మడకశిర టౌన్ 4వ వార్డ్ మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో యూటీఫ్ ఆధ్వర్యంలో గత నెల 25 న గుంటూరు లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ద్వారా మడకశిర యువ ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు ( డిఎస్సీ కోచింగ్)సహకారంతో 2025 డిఎస్సీ టీచర్స్ నియామక పత్రాలు పొందిన 35మంది టీచర్సకు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గుండుమల తిప్పేస్వామి ప్రియ సోదరుడు గుండుమల చంద్రప్ప చే వారికి పూలమాలలు శాలువాలచే ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా యూటీఫ్ గౌరవాధ్యక్షులు కే. భూతన్న,కార్యదర్శి డి. నరసింహప్ప మాట్లాడుతూ యూటీఫ్ భావజాలమైన అధ్యయనం ,అధ్యాపనం, సామాజిక స్పృహతో, హక్కులు- బాధ్యతలు రెండు నేత్రాలుగా భావించి, ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకొంటూ, పేద విద్యార్థుల జీవితాల్లో విద్యా కుసుమాలను వికసింప చేస్తామని ప్రతిజ్ఞ పూనాలన్నారు. ఈ కార్యక్రమంలో మడకశిర గుడిబండ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి ఎన్ మాలింగప్ప ,వై జోగప్ప,


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా గౌరవ అధ్యక్షులు కె. భూతన్న

టి. మూడ్లగిరియప్ప,కదురన్న,గిరిజమ్మ,యూటీఫ్ నాయకులు ఈ.నరసింహమూర్తి, నంజప్ప, రామకృష్ణ,ప్రభాకర్ పాల్గొన్నారు.


ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సన్మానిస్తున్న మాజీ సర్పంచ్ చంద్రప్ప , జిల్లా గౌరవ అధ్యక్షులు కె. భూతన్న

## చంద్రబాబు పాలనలో ప్రజలకు మెరుగైన సంక్షేమం అందుతోంది


**ఏపీ అర్బన్ ఫైనాన్సు డైరెక్టర్ విజయకుమార్ ..**

**బత్తలపల్లి, అక్టోబర్ 1:**
రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజలకు మెరుగైన అభివృద్ధితోపాటు సంక్షేమం అందుతుందని ఏపీ అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గోనుగుంట్ల విజయ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మాల్యావంతం గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విజనరీ ముఖ్యమంత్రిగానే కాకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే ముఖ్యమంత్రిగా నిలిచారన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోందని, అందుకు ముఖ్యమంత్రి కారణమన్నారు. పేదలకు మెరుగైన సంక్షేమం అందించడంలో చంద్రబాబు సాటి ఎవరూ రారన్నారు. అనంతరం పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు పరేష్, వెంకట్ నారాయణ, రాము, లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.


లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేస్తున్న ఏపీ అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గోనుగుంట్ల విజయ్ కుమార్

## మహిషాసుర మర్దిని అలంకరణలో అమ్మవారు

**బత్తలపల్లి, అక్టోబర్ 1:**
దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని పదవ రోజు బుధవారం మహిషాసుర మర్ధిని అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మండల కేంద్రమైన బత్తలపల్లిలోని ఫ్రెండ్స్ లెవన్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారు, శ్రీలలిత త్రిపుర సుందరీ సమేత ఓంకారేశ్వరుని ఆలయంలోనూ, కొల్లాపురమ్మ, బళ్లారి దుర్గమ్మ, సంజీవపురం సమీపంలోని కాటికోటేశ్వరక్షేత్రంలోని మహాంకాళీమాత ఆలయాల్లోనూ అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. భజన బృందాలచే భజన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఆలయాలన్నీ విద్యుత్కాంతులతో మెరిసి పోతున్నాయి. ఈ కార్యక్రమంలో ఆయా ఆలయ కమిటి సభ్యులతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.


మహిషాసుర మర్దిని అలంకరణలో అమ్మవారు
శివాలయంలో మహిషాసురవర్ధినిగా లలితా త్రిపుర సుందరి అమ్మవారు

## సామాజిక పెన్షన్లు పంపిణీ

**కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్..**

**తలుపుల, అక్టోబర్ 1:**
కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ బుధవారం నాడు మండలం లోని కురుగుట్టపల్లిలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు పంపించేశారు. ఉదయమే గ్రామానికీ చేరుకున్న ఆయ న లబ్దిదారులు ఇళ్ల వద్దకు వెళ్లి పెన్షన్లు డబ్బులు అందజేశారు.. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మహిళా నాయకురాలు పర్వీన్ బాబు, కన్వీనర్ ముబారక్, శంకర్ , గంగరాజు, భార్గవ రెడ్డి, రాజారెడ్డిలతో పాటు కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.


పెన్షన్ డబ్బులు అందిస్తున్న ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్



వికలాంగులను పింఛన్లు అందజేస్తున్న టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మొట్రు రామాంజనేయులు, హనుమాపురంలో వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు, పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు కోడిగుడ్ల ఏసేపు, జాలవాడిలో పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ ముక్కన్న

# అట్టహాసంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అవ్వాతాతలకు వరం..

**పెద్దకడబూరు, అక్టోబర్ 1 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ అట్టహాసంగా జరిగింది. పెద్దకడబూరు గ్రామంలో టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి అవ్వాతాతలకు పింఛన్లు పంపిణీ చేశారు. అలాగే బీసీ కాలనీలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మొట్రు రామాంజనేయులు, టీడీపీ బూత్ కమిటీ ఇన్ చార్జ్ తలారి అంజీ, సొసైటీ అధ్యక్షులు మీ సేవ ఆంజనేయులు, ఎస్సీ కాలనీలో టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు కోడిగుడ్ల ఏసేపు వృద్ధులు, వికలాంగులు, వితంతులకు పింఛన్లు పంపిణీ చేశారు. బసలదొడ్డి గ్రామంలో టీడీపీ మండల మాజీ అధ్యక్షులు గవిగట్టు ఈరన్న, టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున, చిన్నతుంబళంలో టీడీపీ గ్రామ అధ్యక్షులు వీరేష్ గౌడ్, జాలవాడిలో టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ ముక్కన్న, కంబదహాల్ లో టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మునెప్ప, టీడీపీ యువనేత మురళీ, డీలర్ మల్దకల్, హెచ్ మురవణిలో సాగునీటి సంఘం అధ్యక్షులు సత్యన్న గౌడ్, దుమ్మల శివ, జనార్దన్, సొంటెన్న, రామలింగ అవ్వాతాతలకు పింఛన్లు పంపిణీ చేశారు. చిన్నకడబూరులో సొసైటీ డైరెక్టర్ గోనుమాను నరసన్న, కోసిగి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కలుగొట్ల లక్ష్మన్న, ఆంజనేయ స్వామి ఆలయ ధర్మకర్త గౌళ్ల నల్లారెడ్డి, పీకలబెట్టలో టీడీపీ నాయకులు తోవి ఈరన్న, హనుమంతు, హనుమాపురంలో టీడీపీ నాయకులు బీపీ ఈరన్న, రంగన్న, పెద్దయ్య, గంగులపాడులో టీడీపీ లీగల్ సెల్ తాలూకా అధ్యక్షులు బాబురావు, కల్లుకుంటలో టీడీపీ గ్రామ అధ్యక్షులు దాసప్ప రెడ్డి, టీడీపీ మండల కార్యదర్శి సర్దార్ బాషా, డీలర్ నరసప్ప వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అవ్వాతాతలకు వరంలాంటివని అన్నారు. ప్రతి నెల ఒకటో తారీఖునే క్రమం తప్పకుండా ఇంటి వద్దకే పింఛన్లు అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కిందన్నారు. ఈ



పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నేత నరవ రమాకాంతరెడ్డి



అవ్వాతాతలకు పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నేత బసలదొడ్డి ఈరన్న, టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున



కంబదహాల్ లో పింఛన్లు అందజేస్తున్న టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మునెప్ప, చిన్నతుంబళంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ గ్రామ అధ్యక్షులు వీరేష్ గౌడ్, చిన్నకడబూరులో వృద్ధులకు పింఛన్లు అందజేస్తున్న టీడీపీ నాయకులు, హెచ్ మురవణిలో పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

## అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా ..**

**పెద్దకడబూరు, అక్టోబర్ 1 :**
అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలంటూ బుధవారం పెద్దకడబూరులోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు భాస్కర్, మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయ మాట్లాడుతూ గత 10 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల పత్తి, ఉల్లి, మిరప, వేరుశనగ తదితర పంటలు నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని అబద్ధపు హామీలను ఇచ్చి నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. మండలంలో అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు 50 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మండలంలో యూరియా దొరకక రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతుంటే, కల్లుకుంట గ్రామ వ్యవసాయ సహాయకులు పవన్ రైతులపై దురుసుగా ప్రవర్తన్నాడని, తక్షణమే అతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దస్తగిరి, నాయకులు రమేష్, ఈరన్న, సురేష్, గోపాల్, అంజి, రైతులు పాల్గొన్నారు.




పెద్దకడబూరులో ధర్నా నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

# జీఎస్టీ తగ్గింపుపై రైతులకు అవగాహన

## ఎన్డీఏ ప్రభుత్వం సూపర్ గిఫ్ట్ ..

**పెద్దకడబూరు, అక్టోబర్ 1 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని హెచ్. మురవణి, జాలవాడి గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలలో వ్యవసాయ మండల అధికారిణి సుచరిత ఆధ్వర్యంలో బుధవారం జీఎస్టీ తగ్గింపుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆదోని ఏడీఏ బాలవర్ధరాజు, ఎంఐవో నాగరాజు హాజరయ్యారు. రైతులకు వ్యవసాయ రంగంలోని వారికి ఎన్డీఏ ప్రత్యేక జీఎస్టీ తగ్గించి సూపర్ గిఫ్ట్ ఇచ్చిందని ఏడీఏ బాలవర్ధరాజు, ఎంఐవో నాగరాజు, ఏవో సుచరిత స్పష్టం చేశారు. వ్యవసాయం అనుబంధ రంగాలకు ఉపయోగించే వస్తువులు పనిముట్లపై ఇప్పుడు జీఎస్టీ 5 శాతం మాత్రమేనని సూచించారు. అలాగే రైతులు వ్యవసాయ శాఖ తరుపున కొనుగోలు చేసే వ్యవసాయ పనిముట్ల ధరలు కూడా తగ్గాయని, దీంతో రైతులకు తగ్గిన జీఎస్టీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అనంతరం ఆయా గ్రామాల శివారుల్లో రైతులు సాగు చేసిన పత్తిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. పత్తి పంట కాయదశలో వర్షాలు ఎక్కువైతే కాయలు కుళ్ళిపోవడం కాయతొలుచు పురుగుల రంధ్రాల ద్వారా శిలీంద్రాలు ప్రవేశం మొదటిగా కాయల మీద చిన్నని గోధుమ లేదా నలుపు లేదా గోధుమ మరియు నలుపు రంగు మచ్చలు ఏర్పడి తర్వాత కాయ మొత్తానికి వ్యాప్తిస్తాయన్నారు. ఈ కుళ్ళు కాయ లోపల ఉన్న విత్తనాలు మరియు ప్రత్తికి కూడా వ్యాపిస్తాయని తెలిపారు. ఈ కుళ్ళు ఆశించిన కాయలు పూర్తిగా అభివృద్ధి చెందకుండానే పగిలి విచ్చుకుంటాయని, దీంతో ప్రత్తి నాణ్యత దెబ్బతింటుందని పేర్కొన్నారు. నత్రజని ఎరువులను విచక్షణా రహితంగా వాడరాదన్నారు. పొలంలో నీరు నిలబడకుండా మురుగు నీరు బయటకు పోయేటట్లు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. కాయకుళ్ళు తెగులు ఆశించకుండా ముందు జాగ్రత్త చర్యగా కాపర్ ఆక్సీక్లోరైడ్ 25 గ్రా. ం స్ట్రెప్టోమైసిన్ ను 1 గ్రా. 10 లీటర్ల నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



పత్తి పంటలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారులు



మాట్లాడుతున్న ఏవో సుచరిత. జీఎస్టీ తగ్గింపుపై అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు.



వీవోఏలకు డీవైజర్లు పంపిణీ చేస్తున్న ఏపీఎం శ్రీనివాసులు

## వీవోఏలకు డీవైజర్లు పంపిణీ

**పెద్దకడబూరు, అక్టోబర్ 1 :**
పెద్దకడబూరు గ్రామంలోని స్త్రీ శక్తి భవనంలో బుధవారం ఏపీఎం శ్రీనివాసులు వీవోఏలకు డీవైజర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీసీలు లలిత, ప్రసన్న కుమారి, వీవోఏ సంఘం మండల అధ్యక్షులు బుసిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీఎం శ్రీనివాసులు మాట్లాడుతూ వీవోఏల సంఘం ఆధ్వర్యంలో వీవోఏలకు డీవైజర్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో కూటమి ప్రభుత్వం వీవోఏలకు డీవైజర్లు అందజేసిందని తెలిపారు. డీవైజర్లు పంపిణీ చేసినందుకు వీవోఏల సంఘం మండల అధ్యక్షులు బుసిరెడ్డి సెర్ప్ సీఈవోకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు సప్తమాంకములు నాటక ప్రదర్శన

**ఆదోని, అక్టోబర్ 1 :**
ఆదోని డివిజన్ బైచిగేరి గ్రామంలో గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో సప్తమానం నాటక ప్రదర్శన గురువారం జరుగుతుందని గ్రామ సర్పంచ్, కార్యవర్గ సభ్యులు తెలిపారు. కళాకారులు, కళాభివందలు, కళాపోషకుల, ు ప్రేక్షకులు, ప్రజల ఆదరాభిమానాలతో నాటక ప్రదర్శన జరుగుతుందని తెలియజేశారు ఈ నాటకంలో మొదటగా ఉత్తరాభిమన్యం సీనులో అభిమన్యుడుగా ధనుసింగ్, ఉత్తరగా ఇంద్రజ(అనంతపురం), శ్రీకృష్ణుడు గా పార్థ (పెద్దకడుబూరు), అర్జునుడుగా హనుమంతు(బైచిగేరి) దుర్యోధనుడుగా మహానంద రెడ్డి (చిన్న పెండేకల్లు), సుభద్రాంజనేయం సీనులో అర్జునుడుగా గురుస్వామి( బైచిగిరి) సుభద్రగా ఇంద్రజ, గయోపాఖ్యానం సీనులో శ్రీకృష్ణుడుగా భాస్కర్ యాదవ్(కర్నూలు), అర్జునుడుగా కే.రంగస్వామి(బైచిగేరి), శశిరేఖామిణి సీనులో అభిమన్యుడుగా తిక్కన్న (బైచిగేరి), శశిరేఖగా ఇంద్రజ (అనంతపురం), మాయల మరాఠీ సీనులో మాయల పకీర్‌గా చిగురు లక్ష్మణ్ యాదవ్ (సంగు), ఇంద్రజ, సత్య హరిచంద్ర కాటిసీనులో సత్యహరిశ్చంద్రుడుగా డాక్టర్ జీ.నల్లారెడ్డి నటించనున్నారు. సంగీత బృందం బండి గౌడు, పాండురంగయ్య, శివరాములు, నరసింహులు, హుస్సేని, ప్లాన్ నాట్ రంగనాథం పడమట్ల సహకరించనున్నారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన కూటమి నాయకులు

**కౌతాళం, అక్టోబర్ 1:**
కౌతాళం మండలం కేంద్రం ఎనిమిదో వార్డులో జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప ఆదేశాల మేరకు టౌన్ అధ్యక్షులు కాశీ విశ్వనాథ , ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి రాజబాబు, బిజెపి నాయకులు రామచంద్ర పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేశంలోనే ఎక్కువ పింఛను ఇచ్చే రాష్ట్రం మనదేనని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా టౌన్ అధ్యక్షులు కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ రూ.200 ఉన్న పింఛన్‌ను రూ.4వేలకు పెంచిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదే అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ప్రజలకు ఏడాదికి కొంత మొత్తాన్ని పెంచి ప్రజలను మోసం చేసిందన్నారు. టిడిపి అంటేనే అభివృద్ధి అంటేనే టీడీపీ ఈ కార్యక్రమంలో సచివాలయ సర్వే ఖాదర్ బాషా కూటమి నాయకులు పాల్గొన్నారు.



పింఛన్ పంపిణీలో పాల్గొన్న టౌన్ అధ్యక్షులు కాశీ విశ్వనాథ్

## చంద్రబాబు నాయుడుది ప్రజాపాలన

**తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్..**

**కౌతాళం, అక్టోబర్ 1 :**
చంద్రబాబు నాయుడుది ప్రజాపాలన అని తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ అన్నారు. కౌతాళం మండలం వల్లూరు గ్రామంలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులకు తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా అడివప్ప గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా నాయకుడు అని అన్నారు. చంద్రబాబు నారా నాయుడుతోనే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని అన్నారు. ప్రపంచంలో ఎక్కడైతే తెలుగువారు ఉంటారో అక్కడ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభిమానులు ఉంటారని ఈ సందర్భంగా అన్నారు. చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడు అని కొనియాడారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజానీకం కోసం ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా పెన్షన్ లు అంటేనే రాష్ట్ర మొత్తం పండగ వాతావరణం లాగా ఉంటుందని అన్నారు. అనంతరం అడివప్ప గౌడ్ చేతుల మీదుగా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు పార్టీ నాయకులు, పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేస్తున్న తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్



ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేస్తున్న తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్

## లలితాదేవి అలంకారంలో కన్యకా పరమేశ్వరి

**రామకుప్పం,సెప్టెంబర్ 26:**
శరవన్నవరాత్రుల సందర్భంగా మండలంలోని ఆనిగనూరు గ్రామంలో లలితాదేవి అలంకారం, రామకుప్పంలో పత్తి అలంకరణలో కన్యకా పరమేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చింది. బుధవారం సాయంత్రం పంచామృత అభిషేకాలు, దీపారాధన వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించి దర్శన ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు తీర్చుకున్నారు. ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





జీఎస్టీ తగ్గింపు పై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో అమర్నాథ్ రెడ్డి

# జీఎస్టీ 2ఓపై రైతులకు, డీలర్లకు ఆవగాహన సదస్సు

**దువ్వూరు, అక్టోబర్ 1:**
దువ్వూరు వ్యవసాయ శాఖ కార్యాలయ సముదాయాల ఆవరణంలో రైతులకు, డీలర్లకు, సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ జిఎస్టి 2.ఓ లో భాగంగా వ్యవసాయం మరియు అనుబంధ రంగాలపై జిఎస్టి 2.ఓ తగ్గింపుపై అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో జిఎస్టివో రవి కిషన్, మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి, ఉద్యానవన అధికారి రామకృష్ణ, వెటర్నరీ ఏపీఎంఐపి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిఎస్టివో రవి కిషన్ మాట్లాడుతూ వ్యవసాయం దాని అనుబంధ రంగాలు సంబంధించి సూక్ష్మ పోషకాలు వ్యవసాయ పరికరాలు ట్రాక్టర్ మరియు ఎరువుల ముడిసరుకుపై 18 % నుంచి 5% కు తగ్గించడం జరిగిందని ఇది రైతులకు పెట్టుబడి ఖర్చులో కొద్దిగా మినహాయింపు ఉంటుందని తెలియజేశారు, మండల వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి మాట్లాడుతూ ఎరువుల ముడి సరుకుల పైన 18 శాతం నుంచి 5 శాతానికి జీఎస్టీ తగ్గింపు వల్ల ఎరువులు ధరలు తగ్గుతాయని, అలాగే సూక్ష్మ పోషకాలు 12 శాతం నుంచి 5 శాతానికి, ట్రాక్టరు మరియు వ్యవసాయ పరికరాలు పైన 12 నుంచి 5 శాతం జిఎస్టి తగ్గింపు వల్ల ధరలు తగ్గుతాయని దీనివల్ల రైతులకు ధరలు తగ్గుతాయని దీనివల్ల రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గే అవకాశం ఉందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు చరణ్ మరియు రైతులు, డీలర్ లు పాల్గొన్నారు



చిన్నారులకు ఆర్థిక సహాయం అందిస్తున్న పూర్వ విద్యార్థులు

# అనాథపిల్లలకు పదివేల ఆర్థిక సాయం

**దువ్వూరు చైతన్య హైస్కూల్ 2008 బ్యాచ్ పూర్వ విద్యార్థుల దాతృత్వం**

**దువ్వూరు, అక్టోబర్ 1:**
దువ్వూరు పట్టణంలో ఉన్న గంగా భవాని, నరసింహులు, భార్యాభర్తలు ఇద్దరు అనారోగ్యంతో చనిపోవడంతో వీరి పిల్లలైనా యశ్వంత్, లక్ష్మీలు, అనాథలుగా మిగిలారు. వీరిని తన తాత అయినటువంటి బాలరంగడు ఈ చిన్నారులను చూసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న దువ్వూరు చైతన్య హై స్కూల్ 2008 బ్యాచ్ అమ్మాయిలు %ఆ% అబ్బాయిలు మానవతా దృక్పథంతో అందరూ కలిసి ఆ ఇద్దరు పిల్లలకి తమ వంతు సహకారంగా 10,000 పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబీకులకు అందించారు. ఈ కార్యక్రమంలో కోనేటి పరీక్షిత్, చిన్న కొమ్ము గారి భాష, చింతమణి శివ, భూస రమణారెడ్డి పాల్గొన్నారు.

# గజలక్ష్మి అలంకారంలో వాసవీమాత

**దువ్వూరు, అక్టోబర్ 1:**
దువ్వూరులోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అర్చకులు నరసింహ మూర్తి ఆధ్వర్యంలో ఉదయం నుండి అమ్మవారికి అర్చనలు, అభిషేకములు , పంచి పారాయణం, నిర్వహించారు. సాయంత్రం అమ్మవారు శ్రీ గజలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. విజయదశమి సందర్భంగా సాయంత్రం శమీదర్శనం, రాత్రికి గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఆరవేటి సుబ్బారావు తెలిపారు.



గజలక్ష్మి అలంకారంలో వాసవి మాత

# జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు

**డీసీసీబీ చైర్మన్ మంచూరు.. మండల నాయకులు శ్రీనివాసులు రెడ్డి ..**



**బద్వేల్, అక్టోబర్ 1:**
ఉమ్మడి కడప జిల్లా ప్రజలకు ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, అట్లూరు మండల క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులురెడ్డి బుధవారం ఒక ప్రకటనలో దసరా శుభాకాంక్షలు తెలిపారు. విజయానికి ప్రతీక అయిన దసరా పండుగను ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. వేడుకలను ఐకమత్యంతో జరుపుకుని మతసామరస్యం చాటాలని కోరారు. జిల్లాలో చేపట్టిన అన్ని కార్యక్రమాలు విజయవంతం కావాలని, అభివృద్ధిలో జిల్లా అగ్రగాంగా నిలవాలని అలాగే బద్వేల్ నియోజకవర్గం లోని మరియు కడప జిల్లాలోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు, బంధుమిత్రులకు మంచి జరగాలని అమ్మవారిని వేడుకుంటున్నట్లు మంచూరు సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు.



# రైతు సేవా సమితి ఆధ్వర్యంలో గ్రామబాట

**రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఏవి రమణ..**

**దువ్వూరు, అక్టోబర్ 1:**
మండల పరిధిలోని చల్లబసాయపల్లి గ్రామం ఎస్ ఆర్ -1 ప్రాజెక్టు వద్ద నుంచి రైతు సేవా సమితి ఆధ్వర్యంలో గ్రామబాట కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని రైతు సేవాసమితి జిల్లా అధ్యక్షులు ఏవి.రమణ తెలిపారు. బుధవారం గ్రామ బాటలో మండలంలోని చల్ల బసాయిపల్లె, చిన్న సింగనపల్లి, మనే రాంపల్లి, చింతకుంట గ్రామాలలో రైతులు, ప్రజలతో కలిసి తెలుగు గంగ ఆయకట్టు సమస్యతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నుండి రైతులకు అందవలసిన పథకాలు ఏవిధంగా అందుతున్నాయని కూడా తెలుసుకోవడం జరిగిందన్నారు. గ్రామాలలో రైతులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వం నుంచి 6,000 రూపాయలు మాత్రమే అందిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక్కరూపాయి కూడా అందలేదని అలాగే గత సంవత్సరం ప్రభుత్వం మండలాన్ని కరువు మండలాన్ని ప్రకటించిన రైతుకు ఎటువంటి లబ్ధి చేకూరలేదని ఈ సంవత్సరం ఉల్లి పంట పండించిన రైతు పరిస్థితి దారుణంగా ఉందని పంటకు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేసి



గ్రామ బాట మొదలుపెట్టిన రైతు సేవా సమితి అధ్యక్షులు ఏవి రమణ

ఆదుకోవాల్సిన ప్రభుత్వం హెక్టార్ కు ఉల్లిపంట రైతుకు రెండు లక్షల రూపాయలు ఖర్చవుతా ఉంటే కేవలం హెక్టార్ కు 50 వేల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని చెప్పి చేతులు దులుపుకుంటుందని రైతులు తెలియజేశారు. ఈ సమస్యలపై రైతులతో రమణ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల ఎదుర్కొంటున్న సమస్యల పైన రైతులందరూ ఐక్యమై రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎదుర్కొని ప్రశ్నించాలని లేకపోతే రైతుల పరిస్థితులు దారుణమైతాయని అన్నారు. రమణ మాట్లాడుతూ మండలంలో గ్రామ బాట నిర్వహించిన తర్వాత తెలుగు గంగ పంట పిల్లకాలో సమస్యలతో పాటు గ్రామాలలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై దువ్వూరు రెవెన్యూ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా సమితి మైదుకూరు నియోజకవర్గకార్యదర్శి మాదిశెట్టి సహదేవుడు, సమితి దువ్వూరు మండల శాఖ అధ్యక్షులు కృష్ణయ్య, సమితి నియోజకవర్గ సభ్యులు, చెక్ పోస్ట్ శ్రీనివాసులు, కోటయ్య, మురళి, రాజా అక్కిరాసరమేష్, మూలే రామాంజనేయరెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు, మిద్దె వెంకటరమణ, మొయిల్ల కాలవ నాగార్జున, క్రైపు భాస్కర్, చిన్న గురువలూరు శేఖరయ్య, చల్లబసాయపల్లె సంఘన.లక్ష్మిరెడ్డి,అఖిలభారత రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు. నారుపల్లె జగన్మోహన్ రెడ్డి, పల్లె నారాయణరెడ్డి, సుబ్బారెడ్డి, తిరగం రెడ్డి శంకర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్

**బద్వేల్, అక్టోబర్ 1:**
బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మునిసిపల్ కమిషనర్ వి.వి. నరసింహారెడ్డి పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమంలో మాతా శిశు సంరక్షణ, స్త్రీలకు రొమ్ము క్యాన్సర్, గర్భసంచి ముఖద్వారం క్యాన్సర్, నోటి క్యాన్సర్ స్క్రీనింగ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గర్భవతులకు పౌష్టికాహారం, తీసుకోవలసిన జాగ్రతల గురించి వివరించారు. 11 నుండి 19 సంవత్సరాలు యుక్త వయస్సులో ఉన్న బాలికల నెలసరి సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, శానిటేషన్ పాడ్స్ ఎలా వాడాలో చెప్పారు. అభ ఐడీలు, వాక్సినేషన్ పెండింగ్ గురించి , జాతీయ కీటక జనిత వ్యాధుల మలేరియా, డెంగీ ఫీవర్, చికెన్ గున్యా, ఫైలేరియా, జాతీయ కార్యక్రమాలు సంబంధించినటువంటి టీబి ముక్తభారత్ మొదలగు వాటి గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నిపుణులైన డాక్టర్లు గర్భిణీ స్త్రీల నిపుణులు, చిన్నపిల్లలు, దంత సంరక్షణ వ్యాధి నిపుణులు మరియు మొదలగు వారితో వైద్య సేవలు అందించారు. మాతా శిశు సంరక్షణ మొదలగు జాతీయ కార్యక్రమముల పైన స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. శరత్ చంద్ర,డాక్టర్ సౌమ్య,డాక్టర్ వెంకట సుమన్,%ఎతి%.లక్ష్మి ప్రసన్న, స్త్రీ వ్యాధిల నిపుణులు, దంత వైద్య



స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించిన దృశ్యం

నిపుణులు కంటి వ్యాధి నిపుణులు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య,హెల్త్ సూపర్వైజర్ వి. శివరామిరెడ్డి, క్షయ వ్యాధి ముక్తభారత్ పర్యవేక్షకులు మరియు కొమర బాలికల హెచ్‌బి టెస్ట్ రక్త హీనత గురించి అవగాహనా కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు వీరి జనార్దన్ రావు, శ్రీ రామయ్య, కె.వెంకటసుబ్బయ్య, ఎఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు, %ఐజాఖ% సూపర్వైజర్ ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



పెన్షన్లు పంపిణీ చేస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి, సీనియర్ నాయకులు నందగోపాల్ రెడ్డి

# పెన్షన్లు పంపిణీ

**మండల పార్టీ అధ్యక్షుడు, మల్లికార్జున రెడ్డి.. మండల సీనియర్ నాయకులు నందగోపాల్ రెడ్డి..**

**అట్లూరు , అక్టోబర్ 1:**
మండలంలోని కొండూరు గ్రామపంచాయతీ ఎస్టీ కాలనీ లో ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో బుధవారం అట్లూరు మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు పాపుదిప్పు మల్లికార్జున రెడ్డి, మండల సీనియర్ నాయకులు బోవిల్ల నంద గోపాల్ రెడ్డి, మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోవిల్ల.అమర్నాథ్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల నాయకులు పెన్షన్ లబ్ధిదారుల ఇళ్లకు ప్రత్యక్షంగా కలిసెళ్లి పెన్షన్లు అందజేశారు. తెల్లవారుజామునే కోడి కూత కూయగానే పెన్షన్లు అందిస్తూ ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకాన్ని సమర్థవంతంగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు అట్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాపుదిప్పు మల్లికార్జున రెడ్డి, మండల సీనియర్ నాయకులు నందగోపాల్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్ బత్తల వెంకటసుబ్బయ్య, పంచాయతీ సెక్రెటరీ నాగమణి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పెన్షన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

# వాసవీ కన్యకా పరమేశ్వరిని దర్శించుకున్న ఎంపి మేడా

**నందలూరు, అక్టోబర్ 1:**
మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవిని శరన్నవరాత్రుల సందర్భంగా బుధవారం రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి లు దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి ని ఆర్యవైశ్య సంఘం నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం చండీ హోమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖశాంతులతో, వాసవి మాత ఆశీస్సులతో ఆనందంగా జీవించాలని మనస్ఫూర్తిగా ఆయన కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు యంబలూరు నరసింహస్వామి, ఉపాధ్యక్షులు మాకం వెంకట కుమార్, చలపాటి నరసింహ శ్రేష్టి, సెక్రెటరీ గెలివి నాగ సురేంద్ర కుమార్, యంబలూరు నరసింహ ప్రసాద్, వల్లంకొండు చంద్రశేఖర్, పరిటాల ప్రసాద్, ఎంబలూరు ప్రదీప్, మహిళా మండలి అధ్యక్షురాలు పల్లె మాధవి, సోమిశెట్టి ప్రభాకర్, గ్రీష్మంత్ రెడ్డి, కరిముల్లా ఖాన్, ముమ్మడిశెట్టి సుధాకర్, కాకి చంద్ర, మోదుగుల చంద్రశేఖర్, పాలగిరి సుధాకర్ రెడ్డి, పాల్గొన్నారు.



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి



అమ్మవారికి పట్టు వస్త్రాలు తెస్తున్న రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ్ రెడ్డి

# అదనపు కట్నం కోసం వేధింపులు కేసు నమోదు

**ముద్దనూరు, అక్టోబర్ 1**
మండల పరిధిలోని కోణాపురంలో నివాసం ఉంటున్న వివాహిత పుచ్చ ఇంద్రాణి తన భర్త కుటుంబ సభ్యులు అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని సంబంధిత పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే పుచ్చ ఇంద్రాణి కి, 7 సంవత్సరాల క్రితము, యర్రగుంట్ల మండలము, హనుమనగుత్తి గ్రామమునకు చెందిన పాలగిరి చంద్ర శేఖర్ రెడ్డి అనుంతనితో వివాహము అయినట్లు, ఆమె పెళ్లి సమయములో 7 తులాల బంగారము కట్నం గా ఇచ్చినట్లు. పెళ్లి అయిన సుమారు ఒక సంవత్సరము నుండి, ఆమె భర్త చంద్ర శేఖర్ రెడ్డి, ఆమె అత్త, మామ,బావాలు అదనపు కట్నం కోసం ఆమెను వేధిస్తున్నట్లు, వారి వేధింపులు భరించలేక, కోనాపురం గ్రామములో నివాసమున్నట్లు. ఎన్నిసార్లు పెద్దమనుషుల సమక్షములో పంచాయతీ చేసినా, వారు మారకపోవడముతో బుధవారం పుచ్చా ఇంద్రాణి స్థానికపోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు, ఆమె ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# అన్నపూర్ణాదేవి అలంకారంలో శ్రీ కన్యకా పరమేశ్వరి

**నందలూరు, అక్టోబర్ 1 :**
మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 9 వరోజు బుధవారం అన్నపూర్ణాదేవి అలంకారంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం గ్రామ పురోహితులు బండాత్మకూర్ శివకుమార్ శర్మ, ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, సప్తశతి పారాయణం, చండీ హోమం నిర్వహించారు.

**ఘనంగా మహార్నవమి గుండ ప్రవేశం..**

దసరా ఉత్సవాలలో భాగంగా బుధవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారి శాల ఎదుట మహార్నవమి గుండ ప్రవేశ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వయస్సుతో సంబంధం లేకుండా చిన్నపిల్లల నుండి యువతి యువకులు మధ్య వయస్సుల వారు హాజరై పుణ్య స్నానాలు ఆచరించి అమ్మవారి ఎదుట ప్రత్యేక పూజలు నిర్వహించి తడి బట్టలతో అగ్నిగుండంలో నడిచి వెళ్లి వారి మొక్కులను తీర్చుకున్నారు. ముఖ్యంగా యువతీ యువకులు పోటాపోటీగా భక్తిశ్రద్ధలతో అగ్నిగుండంలో నడిచి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు యంబలూరు నరసింహస్వామి, ఉపాధ్యక్షులు మాకం వెంకట కుమార్, చలపాటి నరసింహ శ్రేష్టి, సెక్రెటరీ గెలివి నాగ సురేంద్ర కుమార్, సంయుక్త కార్యదర్శులు యంబలూరు నరసింహ ప్రసాద్, మంది కంటి నారాయణ, ఆలయ మాజీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు గెలివి మల్లికార్జున శెట్టి, మేడ వెంకట కుమార్, మహిళా మండలి అధ్యక్ష, ఉపాధ్యక్షులు గెలివి జయలక్ష్మి, చలపాటి మాధవి, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు భూపాలం సునీల్ కుమార్, గెలివి లోకేష్, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.



అన్నపూర్ణాదేవి అలంకారంలో వాసవి కన్యకా పరమేశ్వరి



అగ్నిగుండంలో నడిచివెళ్తున్న భక్తులు



చండీ హోమం నిర్వహిస్తున్న దృశ్యం

# ప్రజలకు దసరా శుభాకాంక్షలు

**సీనియర్ నాయకులు బోవిల్ల. నందగోపాల్ రెడ్డి.. మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి..**





**అట్లూరు, అక్టోబర్ 1:**
చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే దసరా పండుగ సందర్భంగా అట్లూరు మండల ప్రజలకు మరియు బద్వేల్ నియోజకవర్గ ప్రజలకు అట్లూరు మండలం సీనియర్ నాయకులు బోవిల్ల. నందగోపాల్ రెడ్డి ,మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బోవిల్ల. అమర్నాథ్ రెడ్డి లు శుభాకాంక్షలు తెలిపారు. దసరా ప్రజల జీవితాలలో కొత్తదనం చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే దసరా పండుగను వారు శుభాకాంక్షలు తెలిపారు. దసరా ప్రజల జీవితాలలోకొత్త వెలుగులను నింపాలని ఆకాంక్షిస్తూ, దసరా పండుగ మనిషిని మంచిమార్గంలో నడిపించడానికి ఒక స్ఫూర్తిగా నిలుస్తూ, ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి ఒక్కరూ అత్యంత ఆనందంతో పండుగ జరుపుకోవాలని అలాగే కొండూరు గ్రామంలో వెలసిన అతి పురాతనమైన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం లో11 రోజులపాటు ఘనంగా దసరా ఉత్సవాలు నిర్వహించుకొని నేడు గురువారం 2 తేదీన ఆలయంలో ఉదయం తొమ్మిది గంటలకు ధ్వజస్తంభ ప్రతిష్ఠ, చెక్కభజన పలు సాంస్కృతి కార్యక్రమాలు, సుమారు3000 వేల మందికిమధ్యాహ్నం భోరీఅన్న దాన కార్యక్రమం, మూడు గంటలకు ఎర్ర చెరువు వద్ద శ్రీ వేణుగోపాలస్వామి సతీసమేత సత్యభామ ,రుక్మిణి పారువేట కార్యక్రమం, అనంతరం అత్యంత వైభవంగా ఎర్ర చెరువులో తెప్పోత్సవం నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమాలను మండల ప్రజలు శ్రేయోభిలాషులు పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ ధర్మకర్త నందగోపాల్ రెడ్డి తెలిపారు.ఈ విజయదశమి దసరా ఉత్సవాలు అట్లూరు మండలం సంస్కృతిని ప్రతిబింబిచేలా జరుపుతున్నట్లు మనస్ఫూర్తిగా కోరుకుంటూ నియోజకవర్గ ప్రజలకు మరియు అట్లూరు మండలం ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.



ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో
రక్తదానం చేస్తున్న అభిమానులు

## ప్రగతి సేవ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం

**గూడూరు, అక్టోబర్ 1:**
ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా మెడిపల్స్ బ్లడ్ సెంటర్, గూడూరు ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 10 గంటలకు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానం కన్నా మిన్న అని, అది ఆపదలో ఉన్న వారికి ఆయుష్షు ఇస్తుందని, ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన ప్రగతి సేవా సంస్థ ఉపాధ్యక్షుడు బండి ధనుంజయ రెడ్డి, రమేష్ బేకరీ అధినేత రమేష్, కోట వెంకటేశ్వర్లు, అక్షయ్, రక్తదానం చేసిన అందరికీ అభినందనలు తెలియజేశారు. ఉపాధ్యక్షులు బండి ధనంజయ రెడ్డి మాట్లాడుతూ ప్రగతి సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలతో పాటు ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం ఆనందదాయకమని , ప్రతి సంవత్సరం తప్పనిసరిగా ప్రగతి సేవా సంస్థ రక్తదాన శిబిరం నిర్వహిస్తుందని అన్నారు. మెడిపల్స్ బ్లడ్ సెంటర్ వైస్ చైర్మన్ వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రగతి సేవా సంస్థ జాతీయ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమం తమ సెంటర్ నందు నిర్వహించడం ఆనందదాయకమని వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ మామదూరు రాదయ్య , పి.డి. కరిముల్లా ,వాచ్ షాప్ రాము మెడి పల్స్ బ్లడ్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు పింఛన్ల పంపిణీ

*గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ..*

**గూడూరు, అక్టోబర్ 1:**
గూడూరు పట్టణం 22వ వార్డులో శాసనసభ్యులు చేతుల మీదుగా పింఛను పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం అవ్వ తాతలు మరియు వితంతువులు వికలాంగులు ఎవ్వరు కూడా ఒకరి మీద ఆధారపడకుండా సంతోషంగా జీవించాలని దైవ స్వభావం కలిగి ఎన్ని ఇబ్బందులు ఉన్నా మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకటవ తేదీ ఉదయమే పింఛన్లు అందేలా పట్టుదలతో ఆయన శ్రీకారం చుట్టారు అని తెలియజేశారు.



అవ్వాతాతలను ఓదారుస్తున్న
గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

## తక్షణమే జనగణనలో కులగణన చేపట్టాలి

*సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి ..*

**నెల్లూరు, అక్టోబర్ 1 :**
స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయినప్పటికీ దేశవ్యాప్తంగా 4300 లకు పైగా వివిధ వెనుకబడిన కులాల వారు ఆర్థిక సామాజిక రాజకీయ వెనుకబడుతనాన్ని ఎదుర్కొంటున్నారని కావలిలో సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి అన్నారు. కావలి సిపిఐ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెనుకబడిన కులాలజనాభాకు తగ్గట్టు చట్టసభల్లో స్థానిక సంస్థల్లో తగిన ప్రాధాన్యత లేదని వెనుకబడిన కులాల పోరాట ఫలితంగా బీహార్ తెలంగాణ కర్ణాటక రాష్ట్రంలో ఇప్పటికే కుల గణన రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించాయని కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణనను నిర్వహిస్తామని చెప్పు జాప్యం చేస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 143 పైగా బీసీ కులాలు ఉన్నాయని తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీని సీఎం చంద్రబాబు నాయుడు ఊదరగొడుతూ మోడీ భజన చేస్తూనాడు.రాష్ట్రంలో బీసీల కోసం కులగణ ను నిర్వహించాలనే ఆలోచనలతో రాష్ట్ర ప్రభుత్వం లేదని ఆయన విమర్శించారు. ఎంతకాలంఈవెనుకబాటుతనం భరించాలని కనుక బీసీలంతా ఒక వేదిక మీదకు వచ్చి తమకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వ వల్ల దృష్టికి తీసుకువెళ్లి తగిన న్యాయం చేసేంతవరకు పోరాటంచేయాలనితలంపుతోనే భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీ నెల్లూరులోని రామకోటయ్య భవన్లో బిసి నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని తద్వారా బీసీ గళాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికితీసుకెళ్లిరానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో జనాభా ప్రతిపాదికన చట్ట సభలలో ప్రాతినిధ్యం కావాలని ఇప్పటికే రాష్ట్రంలో వివిధ బీసీ సంఘాలు ఉద్యమిస్తున్నాయని నెల్లూరులో కూడా బీసీలందరూ ఐక్యమై భవిష్యత్ కార్యాచరణ కోసం నెల్లూరు సంతపేటలోని కామ్రేడ్ రామకోటయ్య భవన్లో సిపిఐ ఆఫీసులో నాలుగవ తేదీ జరిగే రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేస్తూ జిల్లాలోని అన్ని ప్రాంతాలలోని బీసీ సంఘాలు పాల్గొనాలని అరిగెల సాయి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి సిపిఐకార్యవర్గసభ్యులుపోకూరిమాలకొండయ్య సిపిఐ కావలి నియోజక వర్గ సహాయ కార్యదర్శి దమ్ము దుర్గాబాబు సిపిఐ నాయకులు చేవూరు కొండయ్య,మల్లి అంకయ్య, చాన్ బాషా, ఏ.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



కావలిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న
సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి

# పింఛన్ల పంపిణీలో కూటమి ప్రభుత్వం కొత్త చరిత్ర

**ఎమ్మెల్యే సోమిరెడ్డి..**

**నెల్లూరు,అక్టోబర్ 1:**
ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వెంకటాచలం మండలం ఎర్రగుంట, ఇడిమేపల్లి, తోటపల్లి గూడూరు మండలంలోని సౌత్ ఆములూరులో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన సోమిరెడ్డిమీడియాతో మాట్లాడుతూవృద్ధులు, వితంతువులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు పింఛన్లు అందించడం దేశంలోనే ఒక చరిత్ర తెలంగాణంలో రూ.2016, మహారాష్ట్రలో రూ,1000. కర్ణాటకలో రూ.600 మాత్రమే పింఛన్ అందిస్తున్నారు అని అన్నారు. ఈరాష్ట్రాలన్నీ ఏ రకంగా చూసినా ఏపీ కన్నా ఆర్థికంగా బలమైనవే ఐటీ, ఆర్థిక రాజధానులను కలిగిన రాష్ట్రాలు కూడా ఏపీ కంటే చాలా తక్కువ పింఛన్ ఇస్తున్నాయి పింఛన్ల కోసం ఏపీ ఏడాదికి రూ,32143 కోట్లు ఖర్చుపెడుతుండగా తెలంగాణ రూ.8179 కోట్లు ఖర్చు చేస్తోంది11.23 కోట్ల జనాభా కలిగిన మహారాష్ట్ర పింఛన్ల కోసం ఏడాదికి 3841 కోట్లు ఖర్చు పెడుతోంది. మన రాష్ట్రంలో 4.93 కోట్ల జనాభాకు 32143 కోట్లు పంపిణీ చేస్తున్నాంమహారాష్ట్ర కంటే ఏపీ తొమ్మిది రెట్లు ఎక్కువ పేదల పింఛన్ల కోసం ఖర్చుచేస్తున్నాం పేదల సంక్షేమమే లక్ష్యంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు పింఛన్ విషయంలో రాజీ లేకుండా ముందుకు సాగుతున్నారుజీఎస్టీ సంస్కరణలతో ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు భారీ ప్రయోజనాలను కల్పించారు
మందులపై 12 శాతంగా ఉన్న జీఎస్టీని పూర్తిగా తొలగించారన్నారు. కిరాణా సరుకుల సామగ్రిపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు దుస్తులు, పాదరక్షలపైనా 7 ఏడు శాతం జీఎస్టీ తగ్గిపోయింది, హెల్త్ అండ్ లైఫ్ ఇన్సూరెన్సులపై 18 శాతంపై ఉన్న జీఎస్టీని పూర్తిగా ఉపసంహరించుకున్నారు ట్రాక్టర్ పై రూ.70 వేలు, చిన్న కారుపైనా రూ.70 వేలు నుంచి రూ.1 లక్షకు పైగా ధర తగ్గిపోయిందిటీవీలు, ఏసీలపైనా రూ. 3 వేలు వరకు ధర తగ్గిపోయిందిమోటారు సైకిళ్లు, స్కూటర్లపైనా 8 వేల వరకు భారం తగ్గింది అని పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికి నెలకు రూ.5 వేలు నుంచి రూ.10 వేలు వరకు ఖర్చు తగ్గిన పరిస్థితినిచూస్తున్నాం, అధికారంలో ఉన్నప్పుడు అన్ని వ్యవస్థలను అవినీతిమయం చేసిన వైసీపీ నాయకులు ఇపుడు నీతి వ్యాఖ్యాలు వల్లిస్తున్నారు అని అన్నారు.ఇళ్ల పట్టాల పంపిణీ, లేఅవుట్ల అభివృద్ధితో పాటు ఇళ్ల నిర్మాణాన్ని అవినీతి కూపంగా మార్చి పేదల సొంతింటి కల నెరవేరకుండా చేశారని, ఒక్కో వైసీపీ నాయకుడు ఐదారు ప్లాట్లకు పొజిషన్ సర్టిఫికెట్లు పొంది ఇష్టారాజ్యంగాఅమ్మేసుకున్నారు అని పేర్కొన్నారు.ఏ ఊరికి వెళ్లినా వైసీపీ నేతలఅవినీతి లీలలుకోకొల్లలుగా బయటకు వస్తున్నాయి,చిట్టేపల్లి తిప్పలోని గ్రావెల్ ను అక్రమంగా అమ్ముకోవడమే గాక, దానిని చదును చేసేందుకు 8 కిలోమీటర్ల నుంచి గ్రావెల్ తోలినట్టు చూసి దోపిడీకి పాల్పడ్డారని తెలిపారు. ఇలా అడ్డగోలుగా దోపిడీకి పాల్పడిన పెద్దమనుషులు నోటికొచ్చినట్టు కారు కూతలు కూస్తున్నారని,అధికారాన్ని అడ్డుపెట్టుకుని సర్వేపల్లి నియోజకవర్గంలో చేసిన దుర్మాగాలు,దోపిడీపై ఒక పుస్తకం రాసినాచాలదు, నోరు అదుపులో పెట్టుకుంటే గౌరవంగా ఉంటుందని హితవుపలుకుతున్నాం అని అన్నారు.నోరు పారేసుకోవడమే పనైతే మావాళ్లకు కూడా నోర్లున్నాయని గుర్తుంచుకోవాలని 204 రోజులు ప్రపంచానికి కనిపించని వ్యక్తి కూడా మా గురించి మాట్లాడటమా అని అన్నారు.



వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న
సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి

# జీఎస్టి 2.0 సంస్కరణలు సామాన్యులకు వరం

**జీఎస్టీ తగ్గింపు పట్ల వ్యాపారుల్లో సంతోషం..**
**ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి..**

**నెల్లూరు,అక్టోబర్ 1:**
ప్రధానమంత్రి నరేంద్ర మోడి చేపట్టిన జీఎస్టీ 2.%ూ% సంస్కరణలు దేశ వ్యాప్తంగా ప్రజలకు దసరా కానుక లాంటిదన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి . కోవూరు నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ తో కలిసిఆమె గుమ్మల్లపాలెం,బజారు వీధి తదితర ప్రాంతాలలో పెన్షన్ల పంపిణీ చేస్తూ జీఎస్టీ 2.0 ప్రయోజనాల గురించి ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ పేద,మధ్యతరగతి వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ,రాష్టంలో సిఎం చంద్రబాబు నాయుడు ప్రజా రంజక పాలన అందిస్తున్నారు. జీఎస్‌టీ తగ్గింపుతో ధరలు తగ్గి ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారు. గతంలో నాలుగు స్లాబులుగా ఉన్న జీఎస్‌టీని నేడు 2 స్లాబులకు తీసుకు రావడం పట్ల వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ప్రతి ఇంటికి జీఎస్టీ ప్రతిఫలాలు అందించేందుకు కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి, సీఎం చంద్రబాబు నాయుడు కి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, ధన్యవాదాలు తెలిపారు. నిత్యావసర సరుకులలో 47 శాతం వస్తువులను జీఎస్టీ నుంచి మినహాయించారని 3 వేల రూపాయలకు సరుకులు కొంటే 250 వరకు రూపాయల వరకు ఆదా అవుతోందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తో పలువురు వినియోగదారులు చెప్పారు. జీఎస్‌టీ తగ్గడం వల్ల స్థానికంగా వ్యాపారాలు కూడా బాగున్నాయని వ్యాపారులు హర్షం వ్యక్తం చేశారు. నిత్యం ప్రజలు ఉపయోగించే సబ్బు, షాంపూలు, బ్రష్, పేస్ట్, చీపురు, పప్పు, ఉప్పు, పాలు, పుస్తకాలు పెన్నులు, పెన్సిల్లు వంటి నిత్యావసరాలపై పన్ను మినహాయింపుతో ప్రతి కుటుంబానికి నెలకు 5 వేల వరకు పొదుపు అవుతుందన్నారు. టీవీలు, ఏసీలు, కంప్యూటర్లు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులతో పాటు కార్లు, బైక్స్ ధరలు కూడా భారీగా తగ్గనున్నాయన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం ఆర్థికంగా అభివృద్ధి చెంది ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దు కుంటుందన్నారు. గతంలో 2 లక్షలు ఆదాయం ఉన్నా ఆదాయ పన్ను విధించేపరిస్థితి,నేడుసంవత్సరానికి 12 లక్షల ఆదాయం ఉన్నా ఇన్కమ్ టాక్స్ లేదన్నారు.ఓ వైపు రాష్టంలో కొత్త పరిశ్రమలు మరో వైపు సూపర్ సిక్స్ లాంటి సంక్షేమ పథకాలతో సీఎం చంద్రబాబు పాలనలో ఆంధ్రప్రదేశ్ శరవేగంగా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు సర్పంచ్ ఏకశిరి విజయ,ఎంపీపీ తుమ్మల పార్వతి,టిడిపి జిల్లా కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఇంత మల్లారెడ్డి, రావెళ్ల వీరేంద్ర నాయుడులతో పాటు కొడవలూరు,విడవలూరు మరియు బుచ్చిరెడ్డిపాలెం మండలాల టిడిపి అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్ల నాయుడు, వేటూరి శ్రీహరి రెడ్డి మరియు బెజవాడ జగదీష్,గుత్తా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.




జీఎస్టీ 2.0తగ్గింపుపై నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న
ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

# ఉపాధ్యాయ నియామకాల ద్వారా మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు

**ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి..**

**నెల్లూరు,అక్టోబర్ 1:**
మెగా డిఎస్సి ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని ఎన్నికలకు ముందు యిచ్చిన హామీని ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టగానే నెరవేర్చి చంద్రబాబు నాయుడు మాటనిలబెట్టు కున్నారన్నారు.ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి,కోవూరు నియోజకవర్గంలో డీఎస్సీ నియామకాల ద్వారా ఉపాధ్యాయులుగా ఎంపికైన 66 మందిని టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ తో కలిసి ఆమె ఘనంగా సన్మానించారు.కోవూరు ఐసిడిఎస్ కార్యాలయంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట వ్యాప్తంగా 15 వేల 941 మంది ఉపాధ్యాయులుగా ఎంపికైతే కోవూరు నియోజకవర్గం నుంచి 66 మంది కొత్తగా ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందారన్నారు. కేవలం 150 రోజులలోనే %ణూజ% ఎంపిక ప్రక్రియ పూర్తి చేసేలా చొరవ చూపిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని అభినందించారు. 1994 నుంచి 2025 వరకు గత 31సంవత్సరాల్లో 14 డీఎస్సీలను ప్రకటించడం ద్వారా 1,96,619 టీచర్ పోస్టులను భర్తీ చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వాలకే , కూటమి ప్రభుత్వాలకు దక్కుతుందన్నారు. అయిదేళ్ల పాలనలో గత ప్రభుత్వం ఒక్క టీచర్ పోస్టును కూడా భర్తీచేయలేదన్నారు. డీఎస్సీ పై చిత్తశుద్ధితో ఉన్న మంత్రి లోకేష్ అధికారులకు ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తూ విజయవంతంగా ఉపాధ్యాయ నియామక ప్రక్రియ పూర్తయ్యేలా చేశారన్నారు.కార్పొరేట్ విద్యా రంగంతో పోటీ పడేలా ప్రభుత్వ విద్యా రంగాన్ని తీర్చిదిద్దాలన్న ఏకైక లక్ష్యంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారు. విద్యా వ్యవస్థలో నాణ్యతా ప్రమాణాలు పెంచుతూనే వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లకు ఈ సందర్భంగాఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలియ చేశారు.



మెగా డీఎస్సీ విజేతలకు సన్మానం చేస్తున్న
ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



## ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

**ఎంపీ వేమిరెడ్డి..**

**నెల్లూరు,అక్టోబర్ 1:**
చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా నిలిచే విజయదశమి పర్వదినం ప్రజలందరికీ శుభాలు కలిగించాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆకర్షించారు. నెల్లూరు జిల్లా ప్రజలందరికీ విజయదశమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసారు. విజయదశమి పండుగ అంటేనే అసత్యం మీద సత్యం, ఆదర్మం మీద ధర్మం, అజ్ఞానం మీద జ్ఞానం,చెడుపై మంచి సాధించే విజయానికి సంకేతమన్నారు.అమ్మవారి ఆశీస్సులతో నెల్లూరు జిల్లా,రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ పై అమ్మ దయ మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల జీవితాలలో ధైర్యం, ధర్మం, నిజాయితీ, మానవత్వం ఎల్లప్పుడూ వెల్లివిరియాలని ఆయన అన్నారు. ప్రతి ఇల్లు ఆనందం, సౌభాగ్యం, ఆరోగ్యం, ఐశ్వర్యంతో తులతూగాలని కోరారు.



వైసిపి గుండాల దాడిలో గాయపడ్డ కార్యకర్త పట్టా శ్రీకాంత్ను
సుపత్రికి వెళ్లి పరామర్శించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

## దాడిలో గాయపడ్డ కార్యకర్తకు పరామర్శ

*ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి..*

**నెల్లూరు, అక్టోబర్ 1:**
మినగల్లు గ్రామంలో వైసిపి గూండాల దాడిలో గాయపడి నెల్లూరు నారాయణ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న కార్యకర్త పట్టా శ్రీకాంత్ ను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపరామర్శించారు.బుధవారం నారాయణ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధ్యత వ్యక్తిని పరామర్శించి అండగా ఉంటానని హామీ ఇచ్చారుబాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చెప్పారు. సంఘటన జరిగిన తీరును బాధిత కుటుంబ సభ్యులు అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి దాడిని ఉపేక్షించేది లేదనిదాడికి పాల్పడ్డ వారిని వెంటనే అరెస్టు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె పోలీసులకు ఆదేశించారు.దోషులను ఎట్టి పరిస్థితుల్లో వదిలేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి పాళెం మండల డిటిపి అధ్యక్షులు బెజవాడ జగదీష్, బుచ్చి మున్సిపల్ వైస్ ఛైర్మెన్ యరటపల్లి శివకుమార్ రెడ్డి,టీడీపీ సీనియర్ నాయకులుబత్తల హరికృష్ణతో పాటు మినగల్లు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



మంత్రి ఆనంని కలిసి పూల బొకే అందజేసిన
జనసేన పార్టీ అధ్యక్షులు నాయకులు

## మంత్రి ఆనంను కలిసిన హరీష్ కుమార్

**నెల్లూరు, అక్టోబర్ 1:**
దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డిని ఆత్మకూరు నియోజకవర్గ ంజనసేన పార్టీ సీనియర్ నాయకులు చదలవాడ హరీష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. సంగం మండలంలోని దువ్వూరు గ్రామపంచాయతీలో సమస్యపై వినతి పత్రం మంత్రి ఆనంకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గ చిరంజీవి యువత అధ్యక్షులు, జనసేన పార్టీ సంఘం మండల సీనియర్ నాయకులు దాడి భాను కిరణ్ , జనసేన పార్టీ ఏఎస్పేట జనసేన పార్టీ ఏఎస్ పేట మండల అధ్యక్షులు సయ్యద్ అక్బర్ బాషా, మండల అధ్యక్షులు సయ్యద్ అక్బర్ బాషా, జనసేన పార్టీ ఆత్మకూరు రూరల్ జనసేన పార్టీ పార్టీ నాయకులు శీను తదితరులు పాల్గొన్నారు.



శ్రీవారి
రథోత్సవంలో
పాల్గొన్న
ఎమ్మెల్యే
ప్రశాంతి రెడ్డి

## శ్రీవారి రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

**నెల్లూరు,అక్టోబర్ 1 :**
తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజైన బుధవారం ఉదయం రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి రథాన్ని లాగారు. ఉభయదేవేరులతో ఆశీసులైన శ్రీమలయప్పస్వామివారి రథోత్సవంలో టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు,ఈవో అనిల్ కుమార్ సింఘాల్తో కలిసి కోవూరు ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొని రథాన్ని లాగారు. ముందుగా ఉభయ దేవేరులతో మలయప్పస్వామిని మహోన్నత రథంపై అధిష్ఠింపజేసి ఆలయ వీధులలో విహరింపజేశారు. శ్రీవారికి భక్తులు అడుగడుగునా నీరాజనాలు సమర్పించారు. గోవిందనామస్మరణతో ఆలయ మాడవీధులు మారుమోగాయి. శ్రీహరి గరుడధ్వజుడై నాలుగు గుర్రాలతో కూడిన రథంపై విహరించారు.తిరుమలలో రథోత్సవం అన్నివిధాలా ప్రసిద్ధమైందని వేద పండితులు చెబుతారు.రథోత్సవ కార్యక్రమంలో పలువురు బోర్డు సభ్యులు, జెఈవో శ్రీ వీరబ్రహ్మం, సివిఎస్వో మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



శ్రీవారి రథం లాగుతున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి



మహిషాసుర మర్దని అలంకారంలో భక్తులకు దర్శనమించిన శ్రీ వాసవీ మాత అమ్మవారు

## మహిషాసుర మర్దని అలంకారంలో వాసవీ మాత

**బెళుగుప్ప, అక్టోబర్ 1 :**
మండల కేంద్రమైన బెళుగుప్ప లో వెలసిన శ్రీ వాసవీ మాత ( శ్రీ కన్యకా పరమేశ్వరి) అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. బుధవారం అమ్మవారి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం,మహిళా, యువజన సంఘం సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ వాసవీ మాత అమ్మవారికి పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు శ్రీ వాసవి మాత అమ్మవారిని మహిషాసుర మర్దని అలంకారంలో అలంకరించి, సామూహిక కుంకుమార్చన, అష్టోత్తర శతనామావళి, ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. పూజా కార్యక్రమాలలో ఆర్యవైశ్య సంఘం, మహిళా సంఘం యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ చండికా దేవి అలంకరణలో పెద్దమ్మ తల్లి

**యాడికి, అక్టోబర్ 01 :**
శరన్నవరాత్రులను పురస్కరించుకొని యాడికి మండలం కేంద్రం లోని మైన్ బజార్ లో ఉన్న పెద్దమ్మ తల్లి అమ్మవారి ఆలయాల్లో అర్చకులు భక్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాడికి మెయిన్ బజార్లో ఉన్న పెద్దమ్మ తల్లి అమ్మవారు శ్రీ చండికా దేవి అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. బుధవారం అమ్మవారి ఆలయంలో హెరీమం.దేవి అభిషేకం, రుద్రాభిషేకం. సుందరకాండ పారాయణం సహస్ర కుంకుమార్చన మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం. సాయంత్రం ప్రదోషకాల పూజ అంకురార్పణ, శతనామ కుంకుమార్చన, అమ్మోరు పల్లకి సేవ, వేద పారాయణం, స్వస్తి వచనం, విశేష హారతులు, మహా మంగళహారతి అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. యాడికి పెద్దమ్మ తల్లి ఆలయంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాల రంగురంగుల పూలతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



మధ్యాహ్నం పెద్దమ్మ ఆలయ వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.యాడికి లోని సొంత మార్కెట్లో ఉన్న చౌడేశ్వరి దేవి ఆలయంలో. కోన రోడ్డులో ఉన్న చౌడేశ్వరి దేవి ఆలయంలో. అంబా భవాని ఆలయంలో ఆయా అమ్మవారి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి మొక్కలు చెల్లించుకున్నారు. నేడు దశమి సర్దార్ గబ్బర్ ఆలయాల వద్ద భక్తుల సందడి జోరుగా కొనసాగుతున్నాయి.



శ్రీ చండిక దేవి అలంకారంలో పెద్దమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై ర్యాలీ

**గుత్తి, అక్టోబర్ 1 :**
కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయుచున్న సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం పై అవగాహన కల్పించడానికి బుధవారం గుత్తిలో భారీ ర్యాలీ నిర్వహించారు.గుత్తి మునిసిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా ఆధ్వర్యంలో కేంద్ర , రాష్ట్ర సూపర్ ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సూపర్ జి.యస్.టి – సూపర్ సేవింగ్స్ అనే నూతన లబ్ది కార్యక్రమం ను ప్రజలలోకి తీసుకువెళ్లేందుకు బుధవారం మునిసిపల్ అధికారులు, సిబ్బంది, వర్కర్లు పాత మునిసిపల్ ఆఫీసు నుండి గాంధీ చౌక్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ బి.జబ్బార్ మియా ప్రజలకు మాట్లాడుతూ ప్రభుత్వం వారు వివిధ రకాల జి.యస్.టి. పన్నులను తగ్గించింది కావున మీరు వస్తువులు, యంత్రాలు, వాహనాలు, సామాగ్రి కొన్నప్పుడు తగ్గిన జి.యస్.టి ప్రకారం కొనుగులు చేసుకోవాలని తెలియజేశారు. ప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన ఈ అవకాశమును అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. డి.ఈ.ఈ శానిటరీ ఇన్స్పెక్టర్ మహబూబ్ భాషా. ఏ.ఈ లు గోవిందప్ప , హరికిరన్ గారు, సి.ఓ చంద్ర శేఖర్ ,మునిసిపల్ అధికారులు, కౌన్సిలర్లు, మునిసిపల్ సిబ్బంది , సచివాలయ సిబ్బంది, నోడల్ ఆఫీసర్లు, మునిసిపల్ వర్కర్లు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారులు సిబ్బంది

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

### సమ్మెలో డాక్టర్లు
### అందుబాటులో లేని ప్రత్యామ్నాయ డాక్టర్..
### అందుబాటులో లేని క్రింది స్థాయి అధికారులు, సిబ్బంది...
### తహాసీల్దార్ అనిల్ కుమార్...

**బెళుగుప్ప, అక్టోబర్ 1:**
ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో సమ్మె లోకి వెళ్లిన వైద్యుల స్థానంలో ప్రత్యామ్నాయంగా ప్రభుత్వము ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు డాక్టర్లను నియమించింది. అందులో భాగంగానే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం మండల తహసిల్దార్ అనిల్ కుమార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. బెళుగుప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రత్యేకంగా శింగనమల సిహెచ్ఓ నుంచి డాక్టర్ అభిలాష్ ను ప్రభుత్వం ప్రత్యేకంగా నియమించారు.



బెళుగుప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హాజరు పట్టికను పరిశీలిస్తున్న తహసిల్దార్ అనిల్ కుమార్



ఆసుపత్రిలో సిబ్బందితో మాట్లాడుతున్న తహసిల్దార్ అనిల్ కుమార్

డాక్టర్ అభిలాష్, ఆసుపత్రిలోని మరికొంతమంది సిబ్బంది అందుబాటులో లేని విషయం తాసిల్దార్ తనిఖీలో బట్టబయలైంది. తహసిల్దార్ అనిల్ కుమార్ ప్రత్యేకంగా నియమించిన డాక్టర్ అభిలాష్ కు ఫోన్ చేసిన ఫలితం లేకపోయింది. అనంతరం ఆసుపత్రిలోని సిబ్బంది వివరాలను, హాజరు పట్టికను పరిశీలించారు . ఆసుపత్రిలో 16 మంది సిబ్బంది ఉండగా కేవలం 9 మంది మాత్రమే అందుబాటులో ఉన్నారు. గైర్హాజరైన వారి వివరాలను తహసిల్దార్ అనిల్ కుమార్ నోట్ చేసుకున్నారు. ప్రస్తుతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెగ్యులర్ డాక్టర్లు కార్తీ కుమార్ రెడ్డి, ప్రియాంక సమ్మెలో ఉన్నారని, ప్రత్యామ్నాయంగా ప్రభుత్వము ఒక డాక్టర్ ను నియమించారని, ఆసుపత్రికి వచ్చే రోగులకు క్రింది స్థాయి సిబ్బంది హై రిస్క్ కేసులపై జాగ్రత్త వహించాలని సూచించారు. హాజరైన, గైర్హాజరైన అధికారులు సిబ్బంది వివరాలను తహసిల్దార్ అనిల్ కుమార్ ఉన్నతాధికారులకు తెలియజేశామని విలేకరులకు తెలిపారు. తహసిల్దార్ అనిల్ కుమార్ తో పాటు డిప్యూటీ తహసిల్దార్ మధుసూదన్ రావు ఆర్ఐ నగేష్ కూడా పాల్గొన్నారు.మధ్యాహ్నం 2 గంటలకు గైర్హాజరైన కొంతమంది అధికారులు, సిబ్బంది ఒక్కొక్కరిగా ఆసుపత్రికి చేరుకోవడం కొసమెరుపు.

## ఘనంగా కుంకుమార్చన

**ఆదోని, అక్టోబర్ 1 :**
ఆదోనిలో వెలసిన గంగమ్మ దేవాలయంలో రాత్రి జరిగిన కుంకుమార్చన కార్యక్రమంలో మహిళల పెద్ద సంఖ్యలో పాల్గొని కుంకుమార్చన కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరము భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## నేడు విజయవాడలో దసరా కార్నివాల్

**విజయవాడ అక్టోబర్ 2:**
దసరా పర్వదినం సందర్భంగా అక్టోబర్ 2 గురువారం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు బందరు రోడ్‌లోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజ్ సర్కిల్ వరకు కార్నివాల్ నిర్వహిస్తున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. ఈ కార్నివాల్‌లో రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా పలు రాష్ట్రాల నుంచి 3000 మంది కళాకారులు తమ సాంప్రదాయ జానపద కళారూపాలతో అలరించనున్నారని ఎంపీ పేర్కొన్నారు. అదనంగా వీరనాట్యం (50 మంది) , గరగలు (60 మంది), కొమ్ముకోయ (50 మంది), దింసా (30 మంది), తప్పెటగుళ్లు (50 మంది), పులి వేషాలు (30మంది), చెక్క భజన (50మంది), కోలాటం (50మంది), బుట్టబొమ్మలు (50మంది) పాల్గొంటారు.

## శ్రీ భవాని దేవి అలంకరణలో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి

**యాడికి, అక్టోబర్ 1:**
శరన్నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా యాడికి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయం, మెయిన్ బజార్లో ఉన్న పెద్దమ్మ తల్లి అమ్మవారు, సంత మార్కెట్లో ఉన్న చౌడేశ్వరి దేవి ఆలయం, కోనరోడ్డులో ఉన్న చౌడేశ్వరి ఆలయంలో బుధవారం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైశ్యవీధిలో ఉన్న అమ్మవారిశాల లో బుధవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారు శ్రీ భవాని దేవి ఆలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు బుధవారం ఉదయం నుండే అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పాతకాలపుపూజ శ్రీ మహాగణపతి పూజ. దేవి అభిషేకం, రుద్రాభిషేకం. చండి హెూమం. దుర్గా హెూమం నవగ్రహ జపాలు, సుందరకాండ పారాయణం. శ్రీ వానవి దేవి సహస్ర కుంకుమార్చన, మహా మంగళహారతి, దీర్ఘ ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం సాయంత్రం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారి కి పట్టు వస్త్రాలు బంగారు ఆభరణాలతో ప్రత్యేక రంగురంగు పూలతో అలంకరించి పదోషకాల పూజ శ్రీ భవాని దేవి అష్టోత్తర శతనామ కుంకుమార్చన, అమ్మవారు పల్లకి సేవ, వేద పఠణం. విశేష హారతులు, మహా మంగళ హారతి. ప్రసాదములు పంపిణీ చేశారు. భక్తులు భారీగా తరలివచ్చి పూజలు చేశాఉ.



ఫోటో రైటప్. శ్రీ భవాని దేవి అలంకరణతో శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారు



అమ్మవారి ఆలయంలో పూజలు, హెూమం నిర్వహిస్తున్న భక్తులు

# తహసిల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ

### శ్రీ దుర్గామాత, వస్తు సామగ్రి, వాహనాలకు ప్రత్యేక పూజలు..

**బెళుగుప్ప, అక్టోబర్ 1:**
దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం బెళుగుప్ప తహసిల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్లలో అధికారులు ఆయుధ పూజ నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అనిల్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ లు మధుసూదన్ రావు, గురుబ్రహ్మ, ఆర్ఐ నగేష్, ఇతర అధికారులు, పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ శివశంకర్ నాయక్, కానిస్టేబుల్ నాగరాజు ఇతర సిబ్బంది శ్రీ దుర్గామాత చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిత్యం ఉపయోగించి వస్తు సామాగ్రిని ( కంప్యూటర్లు, వివిధ రికార్డులు, వాహనాలు) ప్రత్యేకంగా అలంకరించి పూజల్లో ఉంచారు.
తాము విధి నిర్వహణలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా, దిగ్విజయంగా విధులను కొనసాగించే విధంగా కరుణ చూపాలని శ్రీ దుర్గా మాత అమ్మవారిని పూజించారు. దసరా ఆయుధ పూజ సందర్భంగా కార్యాలయాలను మామిడి తోరణాలు, పూల హారాలతో ఎంతో సుందరంగా అలంకరించి పండుగ వాతావరణంలో ఆయుధ పూజ చేశారు. పూజల్లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



కార్యాలయంలో ఆయుధపూజ నిర్వహిస్తున్న తహసీల్దార్ అనిల్ కుమార్ ఇతర సిబ్బంది



పోలీస్ స్టేషన్లో వాహనాలకు పూజలు చేసిన పోలీసులు



రఘుపతి వెంకటరత్నం జయంతి వేడుకలు నిర్వహిస్తున్న పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు

## రఘుపతి వెంకట రత్నం 163వ జయంతి

**గుత్తి, అక్టోబర్ 1 :**
గుత్తి పట్టణంలోని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల భవనంలో పెన్షనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అబూబాకర్, కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు ఆధ్వర్యంలో సంఘ సంస్కర్త రఘుపతి వెంకట రత్నం 163వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రఘుపతి వెంకట రత్నం చిత్ర పటానికి సెక్రెటరీ రామ్ మోహన్,కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు పూల మాల వేసి నివాళులర్పించారు.వక్తలు మాట్లాడుతూ ఈయన 1862 ఆక్టోబర్ 1 న మచిలీపట్నం లో తెలగ నాయుళ్ల ఇంటిలో జన్మించారు. ఈయన తండ్రి అప్పయ్య నాయుడు సుబేదారుని గా పని చేయుచు ఉత్తర భారతాన ఉండడం తో విద్యాభ్యాసం చంద్రాపూర్ నగరములో మొదలయింది.హిందీ, ఉర్దూ, భాషలలో ప్రవేశం కలిగింది. తల్లి విష్ణు భక్తురాలు. పవిత్రుడైన మానవుని కుల మాతా ల గురించి పట్టించుకోకుండా ఉండేవారు ఆమె. ఎం.ఏ.కాగానే 1894 నుంచి 1899వరకు బందరు లోని నోబుల్ కళాశాలలో ఆచార్యులు గా పని చేశారు.1904లో కాకినాడలో పిఠాపురం రాజా కళాశాలలో ప్రిన్సిపాల్ గా ప్రమాణస్వీకారం చేశారు అని కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ అబూబాకర్, సెక్రెటరీ రామ్ మోహన్, కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, నారాయణ రెడ్డి, షైక్షా వళి,చెన్నారెడ్డి, గోవిందప్ప, వెంకటేష్ అస్సన్ అహమ్మద్, స్వామి దాస్, నారాయణ శెట్టి, దేవదాస్, తదితరులు పాల్గొన్నారు.

## చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి

*ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు..*
*మంత్రి పయ్యావుల కేశవ్..*
*జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్..*

**బెళుగుప్ప అక్టోబర్ 1 :**



చెడుపై మంచి, దుష్ట శక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి పండుగ అని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అన్నారు. జగన్మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్కరి కుటుంబానికి విజయాలు వరించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ విజయదశమి పండుగ శుభాకాంక్షలను మంత్రి, జిల్లా కలెక్టర్ తెలియజేశారు. దసరా హిందువులకు ముఖ్యమైన పండుగని, ఆశ్వియుజ శుద్ధ పాడ్యమి నుంచి నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులతో కలిసి పదవ రోజు విజయ దశమి కలసి దసరా



పండుగ జరుపుకుంటారని, ఇది ముఖ్యముగా శక్తి ఆరాధనకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చే పండుగ అన్నారు. ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారని, శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చిందన్నారు. విజయదశమి పండుగ సందర్భంగా దుర్గామాత ఆశీస్సులు ప్రతి ఒక్క కుటుంబాలకు ఉండాలని, అందరూ అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.



మున్సిపల్ కార్యాలయంలో ఆయుధ పూజా కార్యక్రమంలో పాల్గొన్న చైర్పర్సన్ వన్నూర్ బీ, కమిషనర్ జబ్బర్ మియా

## మున్సిపల్ ఆఫీస్‌లో ఘనంగా ఆయుధపూజ

**గుత్తి, అక్టోబర్ 1 :**
గుత్తి మునిసిపల్ ఆఫీసులో ఆయుధ పూజ కార్యక్రమం నిర్వహించారు. కమీషనర్ బి.జబ్బార్ మియా, చైర్ పర్సన్ వన్నూర్ బీ, డి.ఈ.ఈ హేమచంద్ర కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ మహబూబ్ భాషా, ఏ.ఈ లు గోవిందప్ప, హరికిరన్ , సి.ఓ చంద్ర శేఖర్,మునిసిపల్ అధికారులు, కౌన్సిలర్లు, మునిసిపల్ సిబ్బంది , సచివాలయ సిబ్బంది, నోడల్ ఆఫీసర్లు, టిడిపి నాయకులు చికెన్ సీనా, పవన్ యాదవ్, సుంకన్న తదితరులు, వైసీపీ యువనాయకులు షఫీ , మునిసిపల్ వర్కర్లు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్యాలయంలో ఆయుధ పూజా కార్యక్రమంలో పాల్గొన్న చైర్పర్సన్ వన్నూర్ బీ, కమిషనర్ జబ్బర్ మియా

# మెగా డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులకు అభినందనలు



గొర్రెల మందను పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకుంటున్న మాజీ డైరెక్టర్ కేపీ యల్లప్ప

## అధిక వర్షాలకు మృతి చెందిన గొర్రెలకు పరిహారం ఇవ్వాలి

*గొర్రెల సహకార సంఘం జిల్లా మాజీ డైరెక్టర్ కేపీ యల్లప్ప..*

**పెద్దకడబూరు, అక్టోబర్ 1:**
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మృత్యువాత పడిన గొర్రెలకు నష్ట పరిహారం అందజేసి గొర్రెలకాపరులను ఆదుకోవాలని గొర్రెల సహకార సంఘం జిల్లా మాజీ డైరెక్టర్ కేపీ యల్లప్ప డిమాండ్ చేశారు. బుధవారం పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామ శివారుల్లో గొర్రెల మందను పరిశీలించి గొర్రెలకాపరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు గొర్రెలు ఆకస్మికంగా మృత్యువాత పడుతున్నాయన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి మృతి చెందిన ఒక్కొక్క గొర్రెకు రూ. 20 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే అధిక వర్షాలకు గొర్రెలు గాలి కుంటు వ్యాధి బారిన పడుతున్నాయని గుర్తు చేశారు. పశు వైద్యాధికారులు గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాలు వేయాలని కోరారు. 50 ఏళ్లు నిండిన గొర్రెలకాపరులకు కూటమి ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొర్రెలకాపరులు పాల్గొన్నారు.



గాలికుంటు వ్యాధి సోకిన గొర్రెలను పరిశీలిస్తున్న కేపీ యల్లప్ప

## కొత్త ఉపాధ్యాయులను సన్మానించిన నరవ దంపతులు..

**పెద్దకడబూరు, అక్టోబర్ 1 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మెగా డీఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయులకు పెద్దకడబూరులోని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి స్వగృహం నందు నరవ దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక అభినందన సభ నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులకు టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, కర్నూలు పార్లమెంట్ తెలుగు మహిళా అధికార ప్రతినిధి నరవ శశిరేఖ, తహశీల్దార్ గీతా ప్రియదర్శిని, ఎంపీడీవో జయరాముడు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పంపాపతి, సొసైటీ అధ్యక్షులు మీ సేవ ఆంజనేయులు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెగా డీఎస్సీలో ప్రతిభ చాటి ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు మెరుగైన విద్యను బోధించి మంచి ఉపాధ్యాయులుగా గుర్తింపు పొందాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, కోసిగి మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు బొగ్గుల తిక్కన్న, టీడీపీ నాయకులు బొగ్గుల నరసన్న, మంచోది రామన్న, సుధాకర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులతో నరవ దంపతులు



కొత్త ఎంపికైన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న నరవ దంపతులు

# లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ

## పుట్టినరోజు సందర్భంగా అవ్వాతాతలకు పండ్లు పంపిణీ.. అల్లూరి వెంకటపతిరాజు..

**కౌతాళం, అక్టోబర్ 1:**
కౌతాళం మండలం పరిధిలో సచివాలయం ఉద్యోగులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసినట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు, కౌతాళం సింగిల్ విండో చైర్మన్ అల్లూరి వెంకటపతి రాజు తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో వాలంటరీ వ్యవస్థ ఉన్న పింఛన్ పంపిణీకి మూడు రోజులు పట్టేదన్నారు. వారు మూడు రోజుల్లో చేసే పని తమ ప్రభుత్వం 3 గంటల్లో చేస్తోందన్నారు. పెన్షన్ల పంపిణీపై లబ్ధిదారుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. పింఛన్లు పంపిణీలో ఎలాంటి అవకతవకాలు, ఫిర్యాదులు లేవన్నారు. రేషన్, పింఛన్ల పంపిణీ అత్యంత పారదర్శకంగా జరుగుతుందన్నారు. ప్రజలంతా దీనిపై హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సౌద్రి బసవరాజు ,సొసైటీ డైరెక్టర్ కురువ వీరేష్ ,టిడిపి కౌతళం టౌన్ అధ్యక్షులు డాక్టర్ రాజానంద్ ,తెలుగు యువత నాయకులు లింగేష్, నభి,సుభాన్ బాషా,రేవన్న,షఫీ,గొట్టయ్య,హాజీ,గురు తదితరులు పాల్గొన్నారు.



కౌతాళంలో వృద్ధులకు పింఛన్లు అందజేస్తున్న టీడీపీ నాయకులు



కౌతాళంలో వృద్ధులకు పింఛన్లు అందజేస్తున్న టీడీపీ నాయకులు

## మిథున్ రెడ్డిని కలిసిన పెద్ద పోలిరెడ్డి

**బద్వేల్, అక్టోబర్ 1:**
వైయస్ఆర్ సిపి రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి కూటమి ప్రభుత్వం కుట్రతో పెట్టిన లిక్కర్ స్కామ్ కేసులో 70 రోజులపాటు రాజమండ్రి జైలులో ఉండి బెయిల్‌పై విడుదలైన సందర్భంగా తిరుపతిలోని వారి నివాసం బద్వేల్ మండలం వైయస్ఆర్ సిపి సీనియర్ నాయకులు వంకెలపెద్ద పోలిరెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని వంకెల పెద్ద పోలిరెడ్డి, వైఎస్ఆర్సిపి యువ నాయకుడు కామిరెడ్డి సుధాకర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.



మిథున్ రెడ్డిని కలిసిన పెద్ద పోలిరెడ్డి

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

**రామకుప్పం, అక్టోబర్ 1:**
మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పెన్షన్లు పంపిణీ చేశారు. బుధవారం వృద్ధాప్య, వితంతు, వికలాంగులు తదితరులకు 90 శాతం లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు మునస్వామి, నారాయణ చారి ,టిడిపి మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు ఆనంద రెడ్డి, ఆంజనేయ రెడ్డి, సీతాపతి, రామ్మూర్తి చిన్నకృష్ణ, చలపతి,గుర్రప్ప, వెంకట్రామ గౌడు, విశ్వనాథ్, మహమ్మద్ రఫీ, జయశంకర్, కామరాజు నాయక్, వెంకటాచలం, సత్తి, విజయ్ రెడ్డి, బాలు, సుబ్రి, అవినాష్, ఆదిల్, మంజునాథ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేస్తున్న నేతలు

## కడప వన్ టౌన్ సిఐగా రామకృష్ణ తిరిగి బాధ్యతల స్వీకరణ

**కడప క్రైమ్, అక్టోబర్ 1 :**
కడప వన్ టౌన్ సిఐగా రామకృష్ణ బుధవారం తిరిగి బాధ్యతలు చేపట్టారు, ఒక కేసు సంబంధించి జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ సీరియస్ కావడంతో సోమవారం క్రమశిక్షణ చర్యలో భాగంగా సీఐ రామకృష్ణను విఆర్‌కు పంపారు. అయితే కేసుకు సంబంధించి చట్ట పరంగానే వ్యవహరించడం జరిగిందని పోలీస్ అధికారులు భావించి దీంతో తిరిగి ఆయనను విధుల్లో చేరేందుకు అనుమతి ఇవ్వడంతో ఆయన విధుల్లో చేరారు.





పోషణ్ మహా మాసోత్సవాల ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం. అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# బనవాసిలో పోషణ్ మహా మాసోత్సవాలు

**ఎమ్మిగనూరు ,అక్టోబర్ 1:**
ఎమ్మిగనూరు మండల పరిధిలో బనవాసి ఐసిడిసి ఆధ్వర్యంలో 8వ రాష్ట్రీయ పోషణ్ మహా మాసోత్సవాల్లో భాగంగా అంగన్వాడి కేంద్రం మొదటి సెంటర్లో గర్భిణీలు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు. ముఖ్యంగా బాలింతలు గర్భిణీ స్త్రీలు గుడ్లు, మాంసం, పాలు, పెరుగు, ఆకుకూరలు, కూరగాయలు తీసుకోవాలని ఐసిడిసి సూపర్వైజర్ కే నీలమ్మ మాట్లాడుతూ 8వ రాష్ట్రీయ పోషణ మహ్ అక్టోబర్ 8వ ఈ పోషణ్ మహ్ జరుగుతుందని సూపర్వైజర్ కే.నీలమ్మ తెలిపారు. సరైన పోషణ ఆహారం తీసుకుంటే గర్భవతులు బాలింతలు ఆహార లోపాన్ని ఎదుర్కొనటానికి దోహదపడుతుందన్నారు. పుట్టిన ప్రతి బిడ్డకు ముర్రపాలు పట్టించడం వలన చాలా మంచిదని సూపర్ వైజార్ తెలియజేశారు. పిల్లల తల్లులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఆహార పదార్థాలు తీసుకుంటే కలిగే ప్రయోజనాలు ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని పేర్కొన్నారు. అంగన్వాడి సెంటర్లో ముఖ్యమైన ఆహార పదార్థాలు సూచించారు. గర్భవతులు బాలింతల ర్యాలీ నిర్వహించారు. బనవాసి గ్రామంలోని ప్రతి ఒక్కరూ మహిళలు జాగ్రత్తలు పాటించాలన్నారు.

పోషకాహారంపై అవగాహన కల్పించామన్నారు. అనంతరం తల్లుల ఆరోగ్యం కోసం అందరితో ప్రతిజ్ఞ చేయించారు . ఈ కార్యక్రమంలో వనవాసి గ్రామపంచాయతీ సెక్రటరీ సుభాను, అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ అధికారి వినోద్ , సేల్ టాక్స్ డిపార్ట్మెంట్ నాగరాజు, మార్కెట్ యార్డ్ జగతాపి అబ్రహం, మండల నాయకులు. కే అయ్యాలప్ప, ఎం.నాగేష్ అంగనవాడి కార్యకర్తలు ఎం ప్రభావతి, కె . రాకేందు, పద్మావతి , ఆయాలు , గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పోషణ్ మహా మాసోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం.



అల్లూరి వెంకటపతి రాజు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎరిగేరి గ్రామస్తులు. కౌతాళం తెలుగుదేశం పార్టీ నాయకులు పుట్టినరోజు సందర్భంగా అల్లూరి వెంకటపతి రాజుకి చిత్రపటాన్ని బహుమతిగా అందజేశారు

# ఘనంగా సింగిల్ విండో చైర్మన్ అల్లూరి వెంకటపతి రాజు జన్మదిన వేడుకలు

**కౌతాళం, అక్టోబర్ 1:**
కౌతాళం మండలం రాజా నగర్ క్యాంప్‌లో సింగిల్ విండో చైర్మన్ అల్లూరి వెంకటపతి రాజు జన్మదిన వేడుకలు నిర్వహించారు. రాజానగర్ క్యాంప్ నివాసంలో టిడిపి కార్యకర్తలు కేక్ కటింగ్ చేయించి, బాణాసంచా కాల్చి, శాలువా పూలమాలాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తనపై చూపిస్తున్న అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అల్లూరి వెంకటపతి రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో కౌతాళం సింగిల్ విండో డైరెక్టర్ కురువ వీరేష్ , టిడిపి కౌతాళం టౌన్ అధ్యక్షులు డాక్టర్ రాజానంద్ , ఎరిగేరి బసవరాజు , సులేకేరి గిరి, బసన్న కూటమి పార్టీ నాయకులు బిజెపి రామచంద్ర, జనసేన చిన్న, తెలుగు యువత నాయకులు లింగేష్, రామంజి, నబీ, గొట్టయ్య వలి, సుభాన్ భాష,రమేష్,వీరేష్, రంగస్వామి, డేవిడ్, గురు మరియు కౌతాళం మండలంలోని వివిధ గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..



తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న అల్లూరి వెంకటపతి రాజు

# కూటమి పాలనలోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం

**లబ్దిదారులకు పెన్షన్లు పంపిణీ .. ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు.. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి..**

**రోళ్ల, ఆగష్టు 1 :**
కూటమి పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం అని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు అన్నారు. మడకశిర పట్టణంలో బుధవారం జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. పెన్షన్ల ఇళ్లకు ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి, వారిని ఆప్యాయంగా పలకరించి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని వారికి పెన్షన్లను అందించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి నారా లోకేష్ సహాయ సహకారాలతో మడకశిర నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని పెన్షనర్లకు తెలిపారు. పెన్షన్ల పంపిణీ సందర్భంగా మడకశిర పట్టణ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

# ఎన్టీఆర్ భరోసా కొత్త పెన్షన్లు పంపిణీ

**టిడిపి నాయకులు..**

**రోళ్ల, అక్టోబర్ 1 :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా కొత్తగా మంజూరైనా పెన్షన్ లను బుధ వారం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన పెన్షన్ లను మంజూరు చేసింది.కూటమి ప్రభుత్వం వృద్ధుల,వికలాంగులు, ఒంటరి మహిళల సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు. హులీకుంట పంచాయితీ గిడ్డబొమ్మనహళ్ళి వన్నారనహళ్ళి, గౌట్టుగురికి బి.జీహళ్లి అగ్రహారం,జి.జి హట్టి,హెూట్టెబెట్టా కాకి తదితర గ్రామాలలో పెన్షన్ పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బి.ఎస్ గురుమూర్తి రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ సాధికార సమితి కన్వీనర్ వి.యం పాండురంగప్ప సింగల్ విండో అధ్యక్షులు దాసరెడ్డి,టిడిపి మండల కన్వీనర్ జి.కె ఈరన్న తెదేపా మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడ్,కోఆర్డినేటర్ రామకృష్ణ,టి ఎన్ టి యూ సి జిల్లా ఉపాధ్యక్షులు మూర్తి, మాజీ ఎంపీపీ క్రిష్ణప్ప, పాండురంగప్ప,మాజీ క్లస్టర్ ఇంచార్జ్ భరత్,యూనిట్ ఇంచార్జ్ హేమంత్ కుమార్, మండల బిసి సెల్ అధ్యక్షులు నాగరాజు, నియోజకవర్గ ఎస్ సి సెల్ ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, పంచాయతీ అధ్యక్షులు శ్రీనివాస్,నాగేంద్ర, రవికుమార్ యువ నాయకులు శీనప్ప, బాలకృష్ణ మంజునాథ్ మోహన్, పరమేష్ వీఆర్వోలు, సచివాలయ ఉద్యోగులు, వివిధ పంచాయతీకి చెందిన టిడిపి నాయకులు పాల్గొన్నారు.



హెూట్టేబెట్టా పంచాయతీ కొత్తపాళ్యం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేస్తున్నా నాయకులు





కాకిలో పెన్షన్ పంపిణీ చేస్తున్నానాయకులు. మల్లినమడుగు పంచాయతీలోఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ







చిగమతిగట్ట గ్రామంలో సరజమ్మ అనే ఆమెకు కొత్త విడో పెన్షన్ ఇస్తున్న నాయకులు. జి.జి.హట్టి గ్రామంలో పెన్షన్ పంపిణీ చేస్తున్న మండల కన్వీనర్ జీకే ఈరన్న, ఏం రాయపురం పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు

# ఘనంగా విజయదశమి వేడుకలు

**పెట్రోల్ బంక్‌లో పూజలు నిర్వహించిన జడ్పిటిసి అనంతరాజు..**

**రోళ్ల, అక్టోబర్ 1 :**
విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం జడ్పిటిసి అనంతరాజు ఆయుధ పూజ ను ఘనంగా జరుపుకున్నారు.రోళ్ళ, ఆగళి లో పెట్రల్ బంక్ లో జడ్పీటీసీ బీ.అనంతరాజు ఆయుధపూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరాజు కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో రెండు పెట్రోల్ బంక్ లో ను విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్వీట్ లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.



పెట్రోల్ బంక్‌లో ఆయుధ పూజలు నిర్వహిస్తున్న జడ్పీటీసీ అనంతరాజు కుటుంబ సభ్యులు

## శాన్వి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో

# ఘనంగా దసరా వేడుకలు

**రోళ్ల, అక్టోబర్ 1 :**
విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలకేంద్రంలో ని శాన్వి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం ఘనంగా ఆయుధ పూజా కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల తరగతి గదులు బస్సులను శుభ్రం చేసి పాఠశాల డైరెక్టర్ చిత్తయ్య కరస్పాండెంట్ వి. రూప ఆధ్వర్యంలో పరిపాలనాధికారి నాగరాజు ప్రధానోపాధ్యాయులు మహేష్ ఉపాధ్యాయులు బృందం అత్యంత భక్తి శ్రద్ధలతో వాహనాలకు పూజలు నిర్వహించారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని దుర్గా మాతను మొక్కుకున్నారు. ఈసందర్భంగా పాఠశాల యాజమాన్యం ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు, బస్సు డ్రైవర్లకు వేడుకల సందర్భంగా స్వీట్లు గిఫ్ట్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చిత్తయ్య, కరస్పాండెంట్ వి. రూప పరిపాలనాధికారి నాగరాజు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




ఆయుధ పూజలో పాల్గొన్న యాజమాన్యం, ఉపాధ్యాయులు




ఉపాధ్యాయులకు గిఫ్టులు అందజేస్తున్న పాఠశాల యాజమాన్యం

## 67 మంది లబ్ధిదారులకు రూ.21.03 లక్షల

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు..**

**రోళ్ల, ఆగష్టు 1 :**
మడకశిర నియోజకవర్గానికి చెందిన 67మంది లబ్ధిదారులకు బుధవారం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు క్యాంపు కార్యాలయం లో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పంపిణీ చేశారు.మడకశిరలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు రూ.21,03,715 విలువగల చెక్కులను ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ.....కూటమి ప్రభుత్వ పాలనలో పేదప్రజలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధిని అందిస్తున్నారన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పేద ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అందించే ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. వైసీపీ పాలనలో సీఎంఆర్ఎఫ్ విధానాన్ని జగన్మోహన్ రెడ్డి అటకెక్కించాడు. పేద ప్రజలు వైద్యం చేయించుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పేదవారి ఆరోగ్యాన్ని వైసీపీ ప్రభుత్వం గాలికొదిలేసింది. ప్రస్తుతం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మాత్రం పేదవారి సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యతనిస్తోందని ఎమ్మెల్యే అన్నారు.



లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఏం ఎస్ రాజు నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి

# గంజివారిపల్లి పంచాయతీ ఏర్పాటు చేయండి

**తలుపుల, అక్టోబర్ 1:**
వేపమానిపేట పంచాయతీనివిడకొట్టి గంజివారిపల్లి కేంద్రంగా ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలని ఎంపిడిఓ కు బుధవారం అప్రాంత వాసులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కేంద్రానికి వెళ్లిరవాలంటే 28 కి.మీ. ఉంటుందన్నారు.ఎలాంటి రవాణా సౌకర్యం లేదన్నారు. గంజివారిపల్లి, గుర్రంగుండ్ల పల్లి, బోయపల్లి, హరిజన వాడ, కొత్తపూలవాండ్లపలి, హరిజన వాడ లను కలిపి ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలని దశాబ్దాలు గా కోరుతున్నామన్నారు.. కానీ ఇంత వరకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదని వారు వాపోయారు. ఈ కార్యక్రమంలో ముస్తఫా, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపిడిఓకు వినతిపత్రం అందజేస్తున్న గంజివారిపల్లి వాసులు

# విద్యుత్ కార్యాలయంలో ప్రత్యేక పూజలు

**యాడికి, అక్టోబర్ 1:**
యాడికి మండల పరిధి లోని రాయలచెరువు గ్రామం విద్యుత్ కార్యాలయం నందు బుధవారం తాడిపత్రి ఏడి ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో దుర్గాష్టమి పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్తు వినియోగదారులందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపి అనంతరం ఆయుధ పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఈ విజయ్ సిబ్బంది లైన్ ఇన్స్పెక్టర్ ప్రకాష్ వెంకటనారాయణ అన్సర్ బాష తదితరులు పాల్గొన్నారు





రాయలచెరువు విద్యుత్ కార్యాలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న తాడిపత్రి విద్యుత్ శాఖ ఏడి ప్రభాకర్

# ఘనంగా ఆయుధ పూజ. అమ్మవార్లకు అలంకరణ

**అమరాపురం, అక్టోబర్ 1:**
మండలంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దసరా ఉత్సవాలను ఘనంగా ఆయుధ పూజలు పనిముట్లు ఉంచి పూజలు నిర్వహించారు ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ యజమాని. మాజీ జెడ్పిటిసి. కే.ఎన్. ఎమ్. నరసింహమూర్తి, కుమారులు శివకుమార్ యాదవ్, సురేష్ యాదవ్ కుటుంబ సభ్యులు ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద పూజలు నిర్వహించారు. అలాగే వచ్చిన బంధువులకు స్నేహితులకు మిత్రులకు ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ చోళ మాంబా దేవి ఆలయంలో శ్రీ చోళ మాంబా దేవికి దుర్గాదేవి అలంకరణ అర్చకులు శ్రీనివాసులు, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయములో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవికి ముత్యాల కవచం అలంకరణ అర్చకులు హరీష్ బట్టర్ నిర్వహించారు. వివిధ రకాల అభిషేకాలు పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకోవడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు తరలివచ్చారు. అర్చకులు హరీష్ బట్టర్, నరేష్ బట్టర్ మహా మంగళహారతి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



షాపులో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు హరీష్ బట్టర్



శ్రీ రాజేశ్వరి కాఫీ వర్క్స్ షాపులో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ యజమాని పూజలు నిర్వహిస్తున్న మాజీ జెడ్పిటిసి కేఎన్ఎం నరసింహమూర్తి, కుమారులు శివకుమార్ యాదవ్ ,సురేష్ యాదవ్ కుటుంబ సభ్యులు



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవికి ముత్యాల కవచం అలంకరణ శ్రీ చోళ మంబాదేవికి దుర్గాదేవి అలంకరణ

# డుర్రుర్... బహుపరాక్..



అమ్మవారితో కొలువుతీరిన మాల మల్లేశ్వర స్వామి

## భయానకం.. రక్తసిక్తం .. గట్టు మల్లయ్య బన్ని ఉత్సవం ..

ఆదోని డివిజన్ కేంద్రానికి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీ మాల మల్లేశ్వర స్వామి దేవాలయం కొలువుతీరి ఉంది. ఈ ప్రాంతం ప్రజలు మాత్రం ఆ దేవుని గట్టు మల్లయ్య స్వామి గానే పిలుస్తారు. ఈ స్వామికి జరిగే ఉత్సవాలన్నీ కూడా వింతలు, విడ్డూరాలు, ఒళ్ళు జలదరించే విధంగా కలిగి ఉంటాయి. గట్టు మల్లయ్య స్వామి ఉత్సవం భయాన్ని, బయోపేతాన్ని కలిగిస్తాయి. ముఖ్యంగా బన్నీ ఉత్సవం అంటేనే వేల సంఖ్యలో కర్రలు పట్టుకొని వేలాదిమంది భక్తులు సాగించే కర్రల సమరం శరీరాన్ని ఒక్కసారిగా జలదరింపుకు గురిచేస్తుంది. బన్నీ కార్యక్రమంలో మానవ మల్లేశ్వర స్వాములను, తాబేలు నన్ను, గుర్రాల ఉత్సవమూర్తి లను కర్రల మధ్య రాక్షసి పడవద్దకు తీసుకుని వెళ్లి గో ర వయ్యా తన కాలిపిక్కల నుంచి పెద్ద దబ్బనముతో కుచ్చుకొని ఒక చిప్పలో పిడికెడు రక్తం తీసి రాక్షసపడవద్దా రక్తం చల్లడం జరుగుతుంది. అక్కడ నుంచి బన్నీ కర్రల సమరం చేసుకుంటూ అర్ధరాత్రి దేవాలయం గట్టు పైకి చేరుకోవడం ఒక ఆటవిక యుగంలో ఆటవిక ప్రజలు సాగించే ఉత్సవ మాదిరిగా ప్రజలకు కనిపిస్తుంది. ఆ తర్వాత మరుసటి రోజు గో రావయ్య లు కుక్కలు అరిచినట్లు అరుస్తూ నాట్యం చేస్తూ పెద్ద ఇనుప గొలుసును నోటితో తెంపడం ఈ ఉత్సవాలలో మరో వింత. చివరి రోజు బసవీనుల ఆటలతో ఈ ఉత్సవం ముగుస్తుంది. ఈ విధంగా ఎన్నో వింతలతో, విడ్డూరాలతో గట్టు మల్లయ్య స్వామి ఉత్సవాలు జరగడం ఎన్నో ఏళ్ల నుంచి సాగుతుంది. ముఖ్యంగా ప్రభుత్వ యంత్రాంగానికి సవాలుగా నిలిచేది దసరా పండుగ రోజు రాత్రి జరిగే బన్నీ ఉత్సవం కర్రల సమరం. ఈ సంవత్సరం కూడా కర్రల సమరం ప్రశాంతంగా నిర్వహించడానికి పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కర్రల సమరం రక్తసిక్తంగా కాకుండా ప్రశాంతంగా ముగుస్తుందో లేదో వేచి చూడాలి.

**స్థల పురాణం ప్రకారం ..**

బ్రహ్మాండ పురాణంలో గట్టు మల్లయ్య స్వామి మహిమలు గురించి ఉన్నట్లు పురాణాలు చెబుతున్నాయి. పూర్వం గట్టు మల్లయ్య కొండల్లో మునులు తపస్సు చేసుకుంటూ ఉండగా ఆ ప్రాంతంలో మ నీ, మల్లా సురుడు అనే ఇద్దరు రాక్షసులు మునులకు ధ్యాన భంగం కలిగిస్తూ ఉండడంతో మునులంతా కూడా తమకు తపోభంగం కలుగుతుందని రాక్షసుల నుండి తమను కాపాడాలని పరమశివుని మొరపెట్టుకున్నారు. రాక్షసులను సంహరిస్తానని వారి నుంచి మునులకు ఆటంకం లేకుండా చేస్తానని మునులకు మాట ఇచ్చిన పరమశివుడు దసరా పండుగ రోజున శివుని యొక్క సైన్యంతో పెద్ద ఎత్తున ఆయుధాలు తీసుకొని రాక్షసులను ఇద్దరినీ సంహరించారు. ఈ విధంగా రాక్షసులను సంహరించినందుకు విజయానికి చిహ్నంగా బన్నీ ఉత్సవాన్ని నిర్వహించడం ఎన్నో సంవత్సరాల నుంచి గట్టు మల్లయ్య ఉత్సవాలలో ఒక ఆనవాయితీగా కొనసాగుతుంది. గట్టు మల్లయ్య కు ఈ ప్రాంతంలోనే కాకుండా కర్ణాటక, రాయలసీమ, ప్రాంతాలలో లక్షలాదిమంది ప్రజలు తమ ఇలవేల్పుగా కొలుచుకోవడం జరుగుతుంది. తమ పిల్లలకు మల్లయ్య, మల్లికార్జున, మొదలగు పేర్లతో పెట్టుకొని తమ భక్తిని చాటుకుంటున్నారు. అందువలన బన్నీ ఉత్సవ కార్యక్రమానికి కర్ణాటక, సీమ, తెలంగాణ ప్రాంతాల నుంచి లక్షల సంఖ్యలో తరలిరావడం జరుగుతుంది. బన్నీ ఉత్సవం రోజున ఒక్కసారిగా బహుపరాక్ అంటూ నినాదాలు చేస్తూ కాగడాలు పట్టుకొని నేరనికి, నేరనికి తాండ, కొత్తపేట గ్రామాల ప్రజలు పసుపు బండారం చల్లుకుంటూ తరలివస్తున్న దృశ్యం గగుర్పాటు కలిగిస్తుంది. శివుడు మనీ, మల్లా సురులను చంపుతున్నప్పుడు చివరి కోరికగా వారు నరబలి కోరుతారు. కానీ శివుడు అందుకు అంగీకరించడు. రాక్షసపడవద్దా రెండు చుక్కలు నెత్తురు మాత్రమే ఇస్తామని రాక్షసులకు మాట ఇవ్వడం వల్ల గురవయ్య తన కాలిపిక్కల్లో దబ్బనం కుచ్చుకునే రక్తం చల్లడం జరుగుతుంది. ఈ సంస్కృతి ఇప్పటికీ కొనసాగుతుంది. బన్నీ రోజున శివుని మాట ప్రకారం రాక్షస పడవద్దా చుక్కల రక్తము ఇవ్వడం గగుర్పాటు కలిగిస్తుంది. అలాగే వారం రోజులు పాటు సాగే ఉత్సవాల్లో గో రా రొయ్యలు ఇనుప గొలుసులు తెంచుతున్న విధానం కూడా గగురుపాటను కలిగిస్తుంది. పిల్లనగ్రోలు ఊదుతూ గో రవయ్యలు సాగించే నాట్యం కూడా వింతను తలపిస్తుంది. ఈ విధంగా



తాబేలు రూపంలో ఉన్న గట్టు మల్లయ్య స్వామి



ఉత్సవమూర్తులను దేవాలయానికి తీసుకెళుతున్న దృశ్యం

వారం రోజు సాగే ఉత్సవాలలో బన్నీ కార్యక్రమం అత్యంత ప్రాధాన్యత కలిగి ఉంటుంది. కంకణ ధార సమయంలోనే కొత్తపేట నుంచి స్వామివారి అశ్వ ఉత్సవమూర్తులను తీసుకుని వచ్చి దేవాలయంలో ఉంచి పూజలు చేస్తారు. ఈ విధంగా ఉత్సవాలు ప్రారంభమవుతాయి. వారం రోజుల ముందు నుంచే కంకణ ధార కట్టుకున్నప్పుడు నుంచి నేరనికి, నేరనికి తండా, కొత్తపేట గ్రామాల ప్రజలు దీక్షబూనటం జరుగుతుంది, మందు, మాంసాహారం, సంసార జీవితానికి దూరంగా ఉంటారు, ఆ ప్రజలంతా కూడా బన్నీ ఉత్సవం రోజున కర్రల సమయంలో ఉత్సవమూర్తులకు కాపలాకాస్తు కర్రలతో ఇతర ప్రజలను రాకుండా సమరం సాగిస్తారు. అప్పుడే రక్తసిక్తం అవుతుంది. అందువల్లనే బన్నీ కార్యక్రమానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. బన్నీ ఉత్సవం పండుగ రోజు అర్ధరాత్రి దాటిన తర్వాత నేరనికి, తాండ, కొత్తపేట ప్రజలు ఐక్యంగా ఉత్సవమూర్తులను నెరనికి గ్రామాల నుంచి మరికొన్ని ఉత్సవమూర్తులను కొండల మధ్య నుంచి పెద్దల సమక్షంలో కాగడాల వెలుతురులో తీసుకొని వస్తారు. ముందుగా మాల మల్లేశ్వర స్వామి దేవాలయం దగ్గరలో ఉన్న డోల్లబండ వద్ద మూడు గ్రామాల ప్రజలు ఆయా గ్రామాల పెద్దల సమక్షంలో సమావేశం నిర్వహించి గట్టు మల్లయ్య ఉత్సవ మూర్తులను కాపాడడం మన మూడు గ్రామాల ప్రజల బాధ్యత అని కాబట్టి గ్రామ ప్రజలలో ఉండే కక్షలు కార్పన్యాలు ఇప్పుడు మరిచిపోవాలని ఉత్సవమూర్తులను కొండపై నుంచి రాక్షస పడవద్దు తీసుకుని వెళ్లి మళ్ళా తీసుకుని వచ్చేంతవరకు ఐక్యంగా ఉండాలని పాల బాసలు చేయించడం జరుగుతుంది. ఆ తరువాత నెరనికి గ్రామానికి చెందిన పూజారి బిల్వపత్రాలు తీసుకుని జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ ఇతర ఉన్నత అధికారులు ఉన్న ప్రాంతానికి వచ్చి వారికి బిల్వపత్రం అందించి బన్నీ ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడానికి అనుమతిని కోరుతారు. అధికారులు బన్నీ కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని అనుమతి ఇవ్వడంతో బన్నీ ఉత్సవ కార్యక్రమం ప్రారంభం అవుతుంది. అనుమతి తీసుకున్న పూజారి డోలబండ వద్దకు వెళ్లి అనుమతిని ఇచ్చినట్లు చెప్పటంతో అక్కడ ఉన్న ప్రజలు పెద్ద ఎత్తున బాణాసంచా పేలడంతో ఒక్కసారిగా బహుపరాకు, అంటూ వేలాది కర్రలతో పరుగులు పెడుతూ మాలవ మల్లేశ్వర స్వామి దేవాలయం మెట్ల పైనుంచి వెళుతూ దృశ్యం అందర్నీ ఆశ్చర్యపరుస్తుంది. అక్కడున్న మూడు ఉత్సవమూర్తులను తీసుకొని పరుగులతోనే కర్రల మధ్య దివిటీల వెలుతురులో ఊరేగింపుగా రాక్షసపడవద్దకు చేరుకొని మల్లయ్య కాలిపిక్కల నుంచి దబ్బనం గుచ్చుకొని రక్తపు చుక్కలు రాక్షస పడవద్దా చల్లడం గగుర్పాటును కలిగిస్తుంది. అక్కడి నుండి జమ్మి చెట్టుకు పూజ చేసి తిరిగి ఉదయ ప్రాంతం గుండా సాగే బన్నీ జైత్రయాత్ర కాగడాల వెలుతురులో వేరే గ్రామాల ప్రజలను ఉత్సవమూర్తుల దరిదాపుల్లోకి రాకుండా ముందు బాగా నా కాగడాలు విసురుతో కర్రలతో నెరనికి, నెరనికి తాండ, కొత్తపేట గ్రామాల ప్రజలు కర్రలతో బహుపరా కంటూ కదులుతున్న దృశ్యం రాత్రివేళ బయానకాన్ని సృష్టిస్తుంది. ఎదురు కర్రలు వస్తే వారి పైన కర్రలతో దాడి చేయడం జరుగుతుంది. రక్తం చిందించిన తలలకు కాళ్లకు దెబ్బలు తగులుతున్న స్వామి వారి పసుపు బండారం వేసుకొని బహు పరాక్ అంటూ వెళుతున్న బన్నీ యాత్ర చూడడానికే లక్షలాదిమంది కొండల్లో ఉన్న ప్రతి రాతిబండకు కనిపించే ప్రజాదృశ్యం అధరహో అనిపిస్తుంది. బన్నీ కార్యక్రమంలో స్వామి వారి యొక్క ఉత్సవ మూర్తులను కూర్చోబెట్టే సందులో నుంచి ఎల్లార్తి, సులువాయి, ఇతర గ్రామాల ప్రజలు కర్రలు తీసుకుని ఉచ్చ మూర్తులను తీసుకోవడానికి ఎదురు రావడం జరుగుతుంది. అక్కడే కర్రల సమరం విచ్చలవిడిగా సాగుతుంది. దొరికిన వారిని దొరికినట్లు కర్రలతో బాధటం వల్ల కాకడాలను విసరడం వల్ల తలలకు దెబ్బలు తగలడం, లేదా కాళ్లు చేతులు శరీరాలు కాలిపోవడం జరుగుతుంది. పసుపు బండార వేసుకోవడం ఈ బన్నీ కార్యక్రమంలో పాల్గొనడం ఆనవాయితీగా జరుగుతుంది. అయితే బన్నీ సంస్కృతిని అడ్డుకోడానికి, ప్రశాంతంగా నిర్వహించడానికి వేలాదిమంది పోలీసులు, డ్రోన్, స్పెషల్ పోలీసు లో ఉన్న వారు నిమిత్తమాత్రులుగానే మిగిలిపోతారు. ఈ సంవత్సరం ఎలా జరుగుతుందో వేచి చూడాల్సి ఉంది. అలాగే బన్నీ ఉత్సవం తర్వాత మరుసటి రోజు ఘోరవయ్యలు ఇనుప గొలుసు నోటితో తెంచడం మరో విడ్డూరం, ఈ కార్యక్రమం జరుగుతున్న సందర్భంగా బలాదూరు గురవయ్య నాట్యం చేస్తూ నోటితో పెద్ద ఇనుప గొలుసును తెంచి వేస్తారు. ఈ దృశ్యం చూడడానికి కూడా వందలాదిమంది భక్తులు రావడం జరుగుతుంది. మరుసటి రోజు గురవయ్యల పిల్లనగ్రోవి ఉదుతూ కాలభైరవుల్లాగా అరుస్తూ పాలు సేవించే దృశ్యం కూడా గగుర్పాటుకు కలిగిస్తుంది. చివరి రోజున రథోత్సవం రోజు బసవిణులు ఆటపాటలతో రథోత్సవం జరుగుతుంది. ఈ విధంగా వేలాది సంవత్సరాల నుంచి గట్టు మల్లయ్య ఉత్సవాలు జరగడం ఆనవాయితీగా ఉంది. ఈ సంవత్సరం కూడా బన్నీ సమరానికి భక్తులు సన్నద్ధమవుతున్నారు. మరోవైపు పోలీసులు కూడా డ్రోన్స్, వెయ్యి మంది పోలీసులతో బందోబస్తు, జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్, జిల్లా కలెక్టర్ సిరి గట్టు మల్లయ్య ప్రాంతంలోనే ఉండి బన్నీ ఉత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. ఆదోని సబ్ డివిజనల్ సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ బన్నీ ఉత్సవం ప్రశాంతంగా సాగడానికి అక్కడ పనులను పర్యవేక్షించడం జరుగుతుంది. కేవలం ఉత్సవమూర్తులను వేరే గ్రామాల ప్రజలు చేతుల్లోకి వెళ్లకుండా నెరనికి, నెరనికి తాండ, కొత్తపేట గ్రామాల ప్రజలు ఐక్యంగా కర్రలతో ఉత్సవమూర్తుల చుట్టూ మూడు దశల వారీగా కాపలా కాస్తూ కాగడాలను విసురుతూ దారి చేసుకుంటూ ముందుకు వెళ్లడం ఒక గగుర్పాటు కలిగించే దృశ్యం. ఈ ఉత్సవమూర్తులు కొండపైకి తీసుకొని వెళుతున్న సమయంలో ఎల్లార్తి సులువాయి, ఇతర గ్రామాల ప్రజలు ఉత్సవమూర్తులను తీసుకోవడానికి కర్రలతో ఎదురు రావడంతో ఎదురుకట్లు వచ్చాయని కేకలు వేస్తూ ఉత్సవమూర్తులు చుట్టూ ఉన్న భక్తులు కర్రలతో విచక్షణ రహితంగా దాడి చేయడంతో తలలు పగిలి కాళ్లకు దెబ్బలు తగిలి రక్తసిక్తంతోనే బన్నీ కార్యక్రమం ముగుస్తుంది. ఈ విధంగా గట్టు మల్లయ్య స్వామి ఉత్సవం అంతా కూడా వింతలు,.విడ్డూరాలే. అందువల్ల ఉత్సవాలను చూడడానికి ప్రతి సంవత్సరం లక్షలాది మంది రావడం జరుగుతుంది.




గట్టు మల్లయ్య స్వామి దేవాలయం

పోలీసులకు, ప్రభుత్వ యంత్రాంగానికి బన్నీ ఉత్సవం ఒక సవాలుగా నిలుస్తుంది

తెలుగు ఈరన్న
సీనియర్ జర్నలిస్టు
సెల్ : 9440293294



బన్నీ కర్రల సమరం (పాత చిత్రం)



# రాజరాజేశ్వరి అలంకారంలో భ్రమరాంబ దేవి

## అశ్వ వాహనంపై దేవిదేవేరులు..

**శ్రీశైలం, అక్టోబర్ 1:**

శ్రీశైలం మహా క్షేత్రంలో దసరా మహోత్సవంలో భాగంగా బుధవారం నాడు శ్రీ భ్రమరాంబ దేవి అమ్మవారు రామావాణి సేవితరాజేశ్వరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శివపార్వతులు అశ్వవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు ఉత్సవాలలో భాగంగా సాయంకాలం స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులకు ప్రత్యేకంగా అలంకరింపజేయించి అలంకరణ పూజలను అర్చక స్వాములు ఆగమశాస్త్రానుసారంగా నిర్వహించార. ం నరకుమారు ఉత్సవమూర్తులకు మహా మంగళారతులు ఇచ్చి స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను విద్యుత్ దీప కాంతులు నడుమ కళాకారులు విన్యాసాలు చేస్తుండగా ఆలయ రాజగోపురం గుండా గ్రామోత్సవం శ్రీశైలం పురవీధుల్లో స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం ఎంతో వైభవంగా ముందుకు సాగింది. ఈ ఉత్సవంలో స్వామి అమ్మవార్లను చూసి భక్తులు అడుగడుగునా కర్పూర హారతులతో నీరాజనాలు పలికారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి ఎం శ్రీనివాసరావు దంపతులు ఆలయ అర్చక వేద పండితులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.







మల్లన్నకు పట్టు వస్త్రాలు తీసుకువస్తున్న మంత్రి ఆనం, నూతన డైరీ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి ఆనం, ఈఓ ఎం శ్రీనివాసరావు , అర్చకులు



పారిశుద్ధ కార్మికులకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేస్తున్న ఈ ఓ ఆర్ డి శశికళ. సర్పంచ్ పండు అనురాధ

## పంచాయితీ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర వస్తువులు పంపిణీ

**యాడికి, అక్టోబర్ 1 :**

యాడికి మండల కేంద్రంలోని మేజర్ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు సిబ్బందికి ఎలక్ట్రిషన్. బిల్ కలెక్టర్లకు దసరా పండుగ సందర్భంగా బుధవారం ఈ ఓఆర్డి . ఇంచార్జ్ ఈవో శశికళ . సర్పంచ్ పండు అనురాధ చేతులు మీదుగా పంపిణీ చేశారు. యాడికి గ్రామంలోని పరిశుద్ధ కార్మికులకు ప్రతి సంవత్సరం దసరా పండుగ సందర్భంగా ఈ సంవత్సరం కూడా బుధవారం 45 మంది పంచాయితీ సిబ్బంది పరిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర వస్తువులు యూనిఫాం,బట్టలు,సబ్బులు, కోకోనట్ ఆయిల్, షూస్, జెర్కిన్, హ్యాండ్ గ్లోవ్స్. మహిళలకు రెండు చీరలు మొదలుగునవి ఈ ఓ ఆర్ డి. ఇంచార్జ్ ఈవో శశికళ. గ్రామ సర్పంచ్ పండు అనురాధ. చేతులమీదుగా పారిశుధ్య సిబ్బందికి పంపిణీ చేయడం జరిగింది. వారికి శాలువాలతో పూల మాలలు వేసి సన్మానించి వసూలు పంపిణీ చేశారు.



పారిశుద్ధ కార్మికులకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేస్తున్న ఈ ఓ ఆర్ డి శశికళ. సర్పంచ్ పండు అనురాధ



పారిశుద్ధ కార్మికులకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేస్తున్న ఈ ఓ ఆర్ డి శశికళ. సర్పంచ్ పండు అనురాధ

# సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ ర్యాలీ

## ఏవో మహబూబ్ బాషా..

**యాడికి, అక్టోబర్ 1:**

యాడికి మండల కేంద్రంలో బుధవారం వ్యవసాయ శాఖ అధికారి మహబూబ్ బాషా ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కార్యక్రమం ర్యాలీ మానవహారం నిర్వహించారు. బుధవారం ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి మహబూబ్ బాషా. డిప్యూటి తహసిల్దార్ శ్రీనివాసులు. ఎంపీడీవో కార్యాలయం సూపర్డెంట్ నాగేశ్వర్ రెడ్డి ఆయా శాఖ సిబ్బంది మండలంలోని ఎరువుల దుకాణం యజమానులు.సిబ్బంది రైతులు పాల్గొన్నారు. ఈ ర్యాలీ తహసిల్దార్ ఆఫీసు వద్ద నుండి మైన్ రోడ్డు మీదుగా వైయస్సార్ సర్కిల్. బస్ స్టాప్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ మానవహారం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి మహబూబ్ బాషా వ్యవసాయ మరియు అనుబంధ రంగాలపై ఉన్న లబ్ధి గురించి రైతులకు మరియు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నాగేశ్వర్ రెడ్డి డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిష్టప్ప. వీఆర్వో దామోదర్ నాయుడు. వ్యవసాయ శాఖ సిబ్బంది.ఎరువుల డీలర్లు. రైతులు పాల్గొన్నారు.




జీఎస్టీపై మానవహారంత ఏర్పాటుచేసిన వ్యవసాయ శాఖ అధికారి మహబూబ్ బాషా





జీఎస్టీ పై రైతులకు ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వ్యవసాయ శాఖ అధికారి మహబూబ్ బాషా ఆయా శాఖ అధికారులు


# సవాళ్ల స్వీకరణలో భయపడను



గత కొన్ని రోజులుగా దీపికా పదుకొణెకు సంబంధించిన కొన్ని విషయాలు వైరల్‌గా మారగా... తాజాగా ఆమె వీటిపై స్పందించారు. ఇటీవల జరిగిన ఫరాఖాన్ అంశంపై ఓ మీడియా కథనానికి స్పష్టతనిచ్చారు. అలాగే తన స్వభావం గురించి మరో ఇంటర్వ్యూలో మాట్లాడారు. తాను ఎప్పుడూ, దేనికీ భయపడలేదని చెప్పారు. ప్రముఖ కొరియోగ్రాఫర్, దర్శకురాలు ఫరాఖాన్, దీపికా ఒకరినొకరు ఇన్‌స్టాలో అన్‌ఫాలో చేసుకొన్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ఫరాఖాన్  ఘాటుగా స్పందించారు. దీనికి సంబంధించిన కథనాన్ని రాసిన మీడియాకు ఆమె రిప్లై పెట్టారు. సోషల్ మీడియాలో కాకుండా డైరెక్ట్‌గా మాట్లాడుకోవాలని తాను, దీపిక నిర్ణయించుకున్నట్లు చెప్పారు. అందుకే పుట్టినరోజు శుభాకాంక్షల పోస్ట్‌లు కూడా పంచుకోమన్నారు. అలాంటివి దీపికకు నచ్చవని చెప్పారు. చిన్న విషయాలను ఇలా వివాదాస్ప దంగా మార్చొద్దని కోరారు. దీనికి దీపిక కూడా రిప్లై పెట్టారు. ఫరాఖాన్ కామెంట్సే తాను కూడా చెప్పాలనుకున్నానన్నారు. తథాస్తు.. అంటూ చేతులు జోడించిన ఎమోజీలను పంచుకున్నారు. దీంతో ఈ వివాదానికి ఫుల్‌స్టాప్ పడింది. సినిమాలకు రేటింగ్స్ ఇచ్చే ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ పోర్టల్ ఐఎండీబీ తాజాగా 26 ఏళ్ల సినిమాలకు సంబంధించిన నివేదికను విడుదల చేసింది. ఒక్కో ఏడాదిలో విశేష ఆదరణ పొందిన చిత్రాల జాబితాను పంచుకుంది. ఇందులో దీపిక నటించిన 10 చిత్రాలు ఉండడం విశేషం. దీనిపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. నా కెరీర్‌లో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. సవాళ్లను స్వీకరించడంలో భయపడలేదు. వాటికీ ఎప్పుడూ సిద్ధంగానే ఉన్నాను. ప్రశ్నించడానికి కూడా వెనుకాడను. నా కుటుంబం, అభిమానుల సహకారం, ప్రేమాభిమానాలే నాకు విమర్శలను ఎదుర్కోగల శక్తినిచ్చాయి. ఈ నివేదిక నాలో ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచిందని తెలిపారు.

# ఓ ఇంటిదైన చిన్నారి పెళ్లికూతరు

వ్యాపారవేత్త. క్యాంప్ డైరీస్ పేరిట ఓ ఎన్జీవోను నెలకొల్పారు. అంతకుముందు ఓ ప్రముఖ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేశారు. 2019లో ఓ టీవీలో ప్రసారమైన 'రోడీస్ రియల్ హీరోస్' షోతో బుల్లితెర ప్రేక్షకులను ఆకర్షించారు. కామన్ ఫ్రెండ్స్ ద్వారా కొన్నాళ్లక్రితం మిళింద్, అవికా మధ్య పరిచయం ఏర్పడింది. తర్వాత స్నేహితులయ్యారు. పెద్దల అంగీకారంతో వివాహబంధంలోకి అడుగుపెట్టారు. 'ఉయ్యాలా జంపాలా'తో హీరోయిన్‌గా ప్రయాణం మొదలుపెట్టిన అవికా తొలి ప్రయత్నంలోనే విజయం అందుకున్నారు. తర్వాత, 'సినిమా చూపిస్త మావ', 'ఎక్కడికి పోతావు చిన్నవాడా', 'రాజుగారి గది 3' తదితర చిత్రాలతో ఆకట్టుకున్నారు. ఆమె లేటెస్ట్ మూవీ 'షణ్ముఖ' ఈ ఏడాది మార్చిలో విడుదలైంది.





# శశిరేఖగా నయనతార

శశిరేఖ పాత్రను పరిచయం చేసిన అనిల్ రావిపూడి

అనిల్ రావిపూడి దర్శకత్వంలో అగ్ర కథానాయకుడు చిరంజీవి నటిస్తోన్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు' . చిరుతో పాటు ఈ సినిమా టీమ్ మొత్తం ఫుల్ జోష్‌లో ఉంది. తాజాగా దర్శకుడు ఓ అప్‌డేట్ షేర్ చేశారు. ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌లో చిరంజీవి సరసన నయనతార నటిస్తోన్న విషయం తెలిసిందే. ఆమె పాత్రను పరిచయం చేస్తూ అనిల్ ఓ పోస్టర్ పంచుకున్నారు. ఈ సినిమాలో నయనతార శశిరేఖ పాత్రలో నటిస్తున్నట్లు దర్శకుడు తెలిపారు. ఆమెతో కలిసి వర్క్ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తన పాత్రతో సినిమాకు మరింత అందాన్ని తెచ్చారని తెలిపారు. దసరా సందర్భంగా మరో సర్‌ప్రైజ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇటీవలే కేరళలో కొన్ని షెడ్యూల్స్ పూర్తి చేసుకుంది. ప్రస్తుతం ఓ ప్రత్యేక సెట్‌లో పాటల చిత్రీకరణ జరుగుతోంది. ఈ పాటలు చిరు కెరీర్‌లోనే సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని టీమ్ గతంలోనే తెలిపింది. 2026 సంక్రాంతికి ఈ సినిమాతో ప్రేక్షకులకు విజువల్ ట్రీట్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 5 నుంచి వెంకటేశ్ ఈ షూటింగ్‌లో భాగం కానున్నారు.

# గ్రామీణ నేపథ్యంలో సాగిన ఇడ్లీకొట్టు

'ఓజీ' సినిమాతోనే బాక్సాఫీస్ దగ్గర దసరా జోరు మొదలైంది. ఆ సందడిని మరింత పెంచేలా కన్నడ నుంచి... తమిళం నుంచి పండగ సినిమాలొస్తున్నాయి. అందులో భాగంగా వచ్చిన చిత్రమే 'ఇడ్లీ కొట్టు'. ధనుష్ కథానాయకుడిగా నటిస్తూ, స్వీయ నిర్మాణంలో తెరకెక్కించారు. పెద్దగా హడావుడి లేకుండానే సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చింది. శివ కేశవులు (రాజ్‌కిరణ్) ఇడ్లీ కొట్టు అంటే ఆ ఊళ్లో ఫేమస్. ఎంతో ఇష్టంగా, మనసు పెట్టి చేసే ఆ కొట్లో ఇడ్లీలు ఎంతో రుచికరం. శివ కేశవులు కొడుకే మురళి (ధనుష్). కొత్తతరం కుర్రాడు కదా, తన తండ్రి నడుపుతున్న కొట్టుని కాస్త ఫ్రాంచైజీలా మార్చేసి, అదే పేరుతో ఇతర చోట్ల కూడా హోటల్స్‌ని  ఏర్పాటు చేసి డబ్బు సంపాదించాలని ఆశపడతాడు. కానీ, తన చేతులతో చేయని ఇడ్లీలను తన పేరుతో అమ్మడానికి ససేమిరా ఇష్టపడడు శివకేశవులు. దాంతో మురళి ఉన్నతమైన జీవితం అంటూ కన్నవాళ్లని, ఉన్న ఊరుని వదిలి పట్నం బాట పడతాడు. అలా మొదలైన అతని పరుగు బ్యాంకాక్‌కి చేరుతుంది. పనుల్లో పడి కన్నవాళ్లని కూడా పట్టించుకోడు. బ్యాంకాక్‌లోనే తన బిజినెస్‌లో పార్ట్‌నర్ అయిన విష్ణువర్ధన్ (సత్యరాజ్) కూతురు మీరా (షాలిని పాండే)తో పెళ్లి నిశ్చయమవుతుంది. మరికొన్ని రోజుల్లో పెళ్లి అనగా మురళి తండ్రి శివ కేశవులు చనిపోతాడు. తండ్రి చివరి చూపు కోసం వచ్చిన మురళి తిరిగి బ్యాంకాక్ వెళ్లాడా లేదా?శివకేశవులు చనిపోయాక ఆయన ఇడ్లీ కొట్టు ఏమైంది?మురళికీ, కల్యాణి (నిత్య మేనన్)కీ మధ్య సంబంధం ఏమిటి?మీరాతో అతని పెళ్లి జరిగిందా? తదితర విషయాలను తెరకెక్కించారు.

సొంతూరుకి వెళ్లామంటే అక్కడ కనిపించే ప్రతి చెట్టు, కొట్టు, బడి, గుడి, తారసపడే వ్యక్తులు, పలకరింపులు... ఇలా ప్రతిదీ ఓ కథ చెబుతానంటుంది. ప్రతి జ్ఞాపకం ఓ సినిమానే. ధనుష్ కూడా తాను పుట్టి పెరిగిన ఊరికి వెళ్లినప్పుడు మెదిలిన జ్ఞాపకాలు... అక్కడి ఒక సాధారణ ఇడ్లీ కొట్టు స్ఫూర్తితోనే ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్టు ఆరంభంలోనే ప్రకటించాడు. నిజ జీవిత పాత్రలు, సంఘటనల నుంచి వచ్చిన ఈ కథతో వెంటనే కనెక్ట్ అయిపోతారు. ముఖ్యంగా ఉన్న ఊరునీ, కన్నవాళ్లనీ వదిలి పరుగులు పెడుతున్న ప్రతి ఒక్కరికీ తెరపై తమ జీవితాన్ని చూసుకున్నట్టే అనిపిస్తుంది. మనవైన మూలాల్ని ఆవిష్కరించే ఇలాంటి కథలకు ప్రేక్షకుల్ని కనెక్ట్ చేయడం సులభమే కావొచ్చు కానీ, ఆ కథని రెండున్నర గంటలపాటు అంతే ఆసక్తికరంగా నడిపించడంలోనే అసలైన సవాళ్లు ఉంటాయి. ఈ విషయంలో ధనుష్ ప్రథమార్ధం వరకూ విజయవంతమయ్యారు.




Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.